18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 20 ఏప్రిల్ 2025 | పేజీలు 11










## ప్రజల భాగస్వామ్యంతోనే కాలుష్యంలేని చిత్తూరు సాధ్యం

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**
**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**
**నగరపాలక కార్యాలయంలో ఈ-చెక్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం మెరుగైన పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక లక్ష్యంతో కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ నెల మూడో శనివారం "ఈ- చెక్" థీంతో నిర్వహించిన కార్యక్రమాన్ని చిత్తూరు నగరపాలక కార్యాలయంలో కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్.అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి.నరసింహప్రసాద్



ప్రారంభించారు. చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన "ఈ- చెక్" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రతినెల మూడో శనివారం మెరుగైన పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక లక్ష్యంతో ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. నెలరోజుల పాటు క్షేత్రస్థాయిలో ఎలక్ట్రానిక్ వేస్ట్ నిర్వహణలో భాగంగా ఈ చెక్ కార్యక్రమాన్ని అన్ని నగర, పురపాలక సంస్థల పరిధిలో, గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 5వేల మెట్రిక్ టన్నుల ఈ-వేస్ట్ ఉత్పత్తి అవుతుందని అంచనా ఉందన్నారు. వీటిని సరైన పద్ధతుల్లో రీసైక్లింగ్ చేయకపోవడం వల్ల సల్ఫర్, ఇతర ప్రమాదకర మూలకాలు భూమిలో, వాతావరణంలో కలుస్తోందన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు

మిగతా 2లో




## శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్న ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం సుప్రభాత సేవలో కర్ణాటక మాజీ మంత్రి హెచ్డీ రేవణ్ణ, ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ సీఎం రమేష్‌లు వేర్వేరుగా స్వామి వారిని దర్శించుకొని





మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.

## లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయించాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** టిడ్కో గృహాలు మంజూరైన లభిదారులకు బ్యాంక్‌లు రుణాలను అందించేలా ఆర్పోలు చూడాలని మెప్మా పీడీ డాక్టర్ రవీంద్ర పేర్కొన్నారు. శనివారం గూడూరు మునిసిపల్ కార్యాలయంలో టిడ్కో గృహాల యొక్క బ్యాంక్ పాయింట్ పర్సన్స్‌తో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ డా: రవీంద్ర మాట్లాడుతూ గతంలో టిడ్కో రుణాలు మంజూరై, రిజిస్ట్రేషన్స్ కానీ, మార్ట్‌గేజ్ పూర్తి కానీ లబ్ధిదారులను త్వరితగతిన పూర్తి చేయించాలని సూచించారు. మెప్మా ఆన్లైన్ అప్డేషన్స్ సమర్ధవంతంగా పూర్తి చేయాలని, ఎంఎస్ఎం ఈ స్కీమ్ ద్వారా ఎక్కువ మంది వ్యాపారం చేసుకునేలా పొదుపు సంఘ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ రామ సుబ్బారావు, సిటీ మిషన్ మేనేజర్ పెంచలయ్య, కమ్యూనిటీ ఆర్గనైజేర్లు చందన, లత, డీఈఓ ఉష, టిఎల్ఎఫ్‌లు లక్ష్మి, సుజాత, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## రోటేరియన్ పాల్ హరీస్ 157వ జయంతి వేడుకలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రోటరీ క్లబ్ ఆధర్యములో ఎఎఆర్ రోటరీ భవనంలో రోటరీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు రోటేరియన్ పాల్ హరీస్ 157వ జయంతి వేడుకలు జరిగాయి. గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రికి రోటేరియన్ వజ్రాల శివరామిరెడ్డి దాతృత్వంతో రెండు వాటర్ కూలర్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి జి.జి.నాయుడు, పిడిజి మునిగిరీష్, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ బి.దశరథ రామిరెడ్డి, మయూరి శ్యామ్ యాదవ్, రోటేరియన్స్ రఘురామిరెడ్డి, బాలకృష్ణ రాజు, కిరణ్ చక్రవర్తి, రవీంద్ర రెడ్డి, రాంప్రసాద్, సురేష్, రవికుమార్, పి.కృష్ణ, బలరాం రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

### నార్త్ గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలను విలీనం నుంచి మినహాయించండి

#### గిరిజన విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం కలెక్టర్ కాళ్ల మీదపడిన జలీల్ అహ్మద్

**కోట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా గూడూరులో శనివారం జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మనసును కదిలించే ఓ సంఘటన చోటు చేసుకుంది. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాలు హాజరైన ఈ కార్యక్రమానికి కోట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ పాల్గొన్నారు. కోట పంచాయతీ పరిధిలోని నార్త్ గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలను 3,4,5 తరగతి విద్యార్థులను 2 కిలోమీటర్ల దూరంలోని జరుగుమల్లి పాఠశాలలో విలీనం చేయడంపై అభ్యంతరాలను కలెక్టర్‌కు వివరించి, ఒప్పించే క్రమంలో ఒక్కసారిగా తెలుగుదేశంపార్టీ మైనారిటీ నాయకుడు షేక్‌జలీల్ అహ్మద్ కలెక్టర్ పాదాల మీద పడడం ఆశ్చర్యానికి గురిచేసింది. కోట మండలం నార్త్ గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను జరుగుమల్లి పాఠశాలకు తరలిస్తే డ్రాపవుట్స్ అమాంతం పెరిగి అక్షరాస్యతా శాతం పడిపోయే అవకాశం ఉందని కలెక్టర్‌కు వివరించారు. ఈ సమస్యపై ఈ పాటికే గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, డిప్యూటీ డీఈఓ, కోట ఎంఈఓ-1, కోట మండల అధికారులందరికీ క్షుణ్ణంగా వివరించామని, వినతిపత్రాలు అందజేశామని తెలియజేసారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని జలీల్ అహ్మద్ తెలిపారు. అధికార పార్టీకి చెందిన నాయకుడైనప్పటికీ తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, వందలాది మంది అతిధులు, సభికుల సమక్షంలో కలెక్టర్ కాళ్ల మీదపడి ప్రాధేయపడిన జలీల్‌అహ్మద్ కృషిని వారు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు. జలీల్‌అహ్మద్‌ను ప్రజానాయకుడిగా కోట మండల ప్రజలు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో కోట మండలం తెలుగుదేశంపార్టీ నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి, దారా సురేష్, ఎం.శ్రీధర్ రెడ్డి షేక్ మస్తాన్ బాష పాల్గొన్నారు.



## బియ్యం అమ్ముకున్నారా డీలర్ డబ్బులు ఇస్తామంటున్నారు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రశాంత్ నగర్‌లో రేషన్ లబ్ధిదారుల సమక్షంలో శనివారం సిపిఐ జిల్లా వైస్‌ప్రెసిడెంట్ వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే 18రోజులు గడుస్తున్నది ఇంత వరకు ప్రశాంత్ నగర్ పరిసర ప్రాంతాల్లో రేషన్ బియ్యం ఇవ్వలేదని లబ్ధిదారులు వాపోతున్నారన్నారు. కొంతమంది ఈరోజు డీలర్ షాప్ దగ్గరికి వెళ్లి అడుగగా బియ్యం లేవు కావాలంటే డబ్బులు ఇస్తాను తీసుకోండంటున్నారని లేకపోతే వేలిముద్ర వేసి వెళ్లండి రేపు కోటలో తీసుకోండంటున్నారని లబ్ధిదారులు తెలిపారు. ఈవిషయంపై ఆయన మాట్లాడుతూ డీలర్ షాప్‌నిర్వాహకులు బియ్యం ఏమైనా అమ్ముకొని లబ్ధిదారులకు డబ్బులు ఇస్తామంటు న్నారా అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే వారికి రేషం బియ్యం అందేలా చూడాలని లేదంటే ధర్నా చేస్తామన్నారు.



## క్రిస్ పరిహారం పంపిణీలో పారదర్శంగా చర్యలు :కలెక్టర్

**గూడూరు, మేజర్‌న్యూస్:** క్రిస్ సిటీ భూ నిర్వాసితులకు అన్ని విధాల న్యాయం చేస్తామని ఎటువంటి ఆందోళన అవసరం లేదని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం చిల్లకూరు మండలం తమ్మినపట్నం గ్రామంలో జరుగుతున్న క్రిసీ సిటీ నిర్మాణ పనులను కలెక్టర్ అధికారులతో కలసి పరిశీలించారు. స్థానిక ప్రజలు భూముల సేకరణ పరిహారం విషయంలో జరుగతున్న అన్యాయం, అవకతవకలపై కలెక్టర్‌కు విన్నివించుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ చిల్లకూరు మండల రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న భూ అక్రమాలపై, క్రిస్ సిటీ భూముల పరిహారం అందించే విషయంలో వస్తున్న అవినీతి ఆరోపణలపై మాట్లాడుతూ పారిశ్రామికీకరణ, సెజ్‌ల ఏర్పాటులో భూసేకరణ నేపథ్యంలో పలు ఆరోపణలు వస్తున్న మాట వాస్తవమేనని దీనిపై ఇప్పటికే అధికారులచే సమగ్ర దర్యాప్తు చేయించినట్లు తెలిపారు. విచారణలో అవకతవకలు రుజువైతే అధికారులు, సిబ్బందిపైనా కఠినచర్యలు తప్పవన్నారు. తీరప్రాంత గ్రామాల్లో భూసేకరణతో పాటు జాతీయ రహదారి వెంబడి గ్రామాల్లో భూముల వ్యవహారంపై పెద్దఎత్తున అవినీతి ఆరోపణలు వస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కడివేడు రెవెన్యూలో 8వేల ఎకరాలు ఉన్నాయని ఈ భూములు సీలింగ్,గర్భ కండ్రిగ ఇలా కొన్ని ప్రత్యేక విభాగాలుగా ఉన్నాయని రీసర్వే జరుగుతందని ఇందులో జరగుతున్న అవకతవకలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. గూడూరు సబ్ కలెక్టర్ విచారించి నెల కిందటే నివేదికలు పంపించారని అవన్నీ జెసి



కార్యాలయంలో పరిశీలిస్తున్నామని మరికొన్ని రోజుల్లో విచారణ పూర్తి చేసిన అనంతరం అవినీతి ఆరోపణలు నిజమని తేలితే అధికారులతో పాటు సంబంధం ఉన్న ప్రతి ఒక్క రెవెన్యూ ఉద్యోగిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే సహించేది లేదని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరరావు తెలియజేశారు. దీంతో ఇప్పటికే కడివిడి రెవెన్యూ భూములతో పాటు, ప్రభుత్వ భూములు కలుపుకుని అక్రమంగా వేసిన లేఔట్లు, సీలింగ్‌లో ఉన్న భూములను కొందరికి అప్పజెప్పడం, జాతీయ రహదారి వెంబడి కోట్ల రూపాయలు విలువచేసే భూములను అప్పనంగా ప్రైవేటు వ్యక్తుల పేరుపై రాసి ఇవ్వడం విచారణ చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్‌ందార్ శ్రీనివాసరావు, పోలీసు అధికారులు, స్థానికులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలి : కలెక్టర్

### నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి : ఎమ్మెల్యే పాశిం

**గూడూరు, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరి రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ వ్యర్థాలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు ప్రతి నెలా మూడో శనివారం ఒక ప్రత్యేక థీమ్ తో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, లేకుంటే అనేక రకాల వ్యాధులు వస్తాయని ముఖ్యంగా ఈ వ్యర్థాలపై అవగాహన చేసుకోవడం సంతోషమన్నారు. మనకంటే ముందు అభివృద్ధి చెందిన దేశాలలో గత 30 ఏళ్ల క్రితమే ఈవ్యర్థాలు భూగర్భంలో చేరి నీరు కలుషితం అయిపోయి కాన్సర్ కారకాలుగా మారిపోయాయని నిర్ధారణ అయిందన్నారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సహకారంతో నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా గూడూరు చెరువును ట్యాంక్ బండ్





తరహాలో అభివృద్ధి నియోజకవర్గంలో ఇరిగేషన్ పనులుకు నిధులు, అసంపూర్తిగా ఆగిపోయిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి రాబోయే రెండు మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామన్నారు. మంత్రితో మాట్లాడి తెలుగు గంగ నీరు గూడూరుకు వచ్చేలా చర్యలు తీసుకుంటామని నిర్మాణంలో ఆలస్యం చేయడంతోనే గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం ఆలస్యమైంది. తొందర్లో గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారు. గూడూరు గ్రేడ్‌వన్‌లో బాగంగా 5 పంచాయితీలు విలీనం ప్రక్రియ తొందరలో పూర్తి చేస్తామన్నారు. పెండింగ్‌లో వున్న పనులతో పాటు చేయాల్సిన అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్‌కు తెలియచేశారు. పంబలేరు వాగుపై బ్రిడ్జి పెండింగ్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ రాఘవేంద్రమీనా, మండలాల అధికారులు, తెలుగుదేశం నాయకులు పులిమిశ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, శీలంకిరణ్‌కుమార్, అబ్దుల్ రహీం, అన్ని మండలాల నాయకులు, అధికారులు, సిబ్బంది పసాల్గొన్నారు.

## భక్తులు వాహనాల నుండి బయటకు చెత్తను విసరడం మానుకోవాలి

### టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి

**తిరుమల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా తిరుమలలో సామూహిక శ్రమదానాన్ని టీటీడీ నిర్వహించింది. తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని రోడ్లపై చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఇక అలిపిరి నడక దారిలోని కుంకాల పాయింట్ (ఆఖరి మెట్టు) వద్ద నుండి ఈ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. కార్యక్రమం అనంతరం అదనపు ఈవో వెంకయ్య చౌదరి మీడియాతో మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ్ తిరుమల కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. మొదటి ఘాట్ రోడ్డులో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇక ఘాట్ రోడ్డులో ఇరువైపులా ప్రయాణికులు తిన్న ఆహార పదార్థాలు, ఇతర వ్యర్థాలు, ప్లాస్టిక్ బాటిల్స్ విసిరేస్తుంటారని అన్నారు. తిరుమలలో ప్లాస్టిక్ ఫ్రీ అమలులో ఉన్న కొంత శాతం తిరుమలకు తీసుకొస్తున్నారని అన్నారు. ఘాట్‌లో వెళ్లే సమయంలో ఆ ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్డుపై పడేసి వెళ్తున్నారని తెలిపారు. అధిక మొత్తంలో రోడ్డుకు ఇరువైపులా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి ఉన్నాయని చెప్పారు. స్వచ్ఛ తిరుమలలో భాగంగా ఘాట్ రోడ్డులో శ్రమదానం కార్యక్రమం చేపట్టామని తెలిపారు. 400 మందికి పైగా టీటీడీ ఉద్యోగులు, బాలాజీ నగర్ వాసులు, పోలీస్ విభాగం, మీడియా ప్రతినిధులు సైతం పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని చెప్పారు. భవిష్యత్‌లో ఘాట్‌లో వ్యర్థాలు వేయకుండా డస్ట్ బిన్ ఏర్పాటు చేసి ఘాట్ రోడ్డులో వ్యర్థాలు డంప్ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యర్థాలను డస్ట్ బిన్ లో వేయాలని భక్తులకు, స్థానికులకు సూచించారు. తిరుమల పవిత్రతను కాపాడే విధంగా క్లీన్ తిరుమలగా తీర్చిదిద్దడంలో భక్తులు సహకరించాలని కోరారు.



## స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమం

**వాకాడు, మేజర్‌న్యూస్:** ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ ఉమా మహేశ్వరరావు వాకాడు గ్రామ పంచాయతీ నందు జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పెరుగు



తున్న ఈ-వ్యర్థాలు, ఆరోగ్యం, పర్యావరణంపై దాని ప్రభావాలపై విస్తృత అవగాహన కల్పించాలని, అప్‌గ్రేడ్‌పై ప్రచారాలను నిర్వహించాలని శాస్త్రీయంగా బాధ్యతాయుతంగా పారవేయడం అలవాటు చేసుకోవాలన్నారు, స్థానిక సంస్థలలో ఈ-వ్యర్థాల సేకరణ కియోస్క్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. స్థానిక విక్రేతలకు ఈ వేస్ట్ ఇవ్వడం ద్వారా అశాస్త్రీయ రీసైక్లింగ్‌ను నిరోధించవచ్చని తెలిపారు, విలువైన లోహాలను తిరిగి పొందడానికి బ్యాటరీలు, బల్బులు మరియు ఎలక్ట్రానిక్స్ వంటి ఇ-వ్యర్థాలను తప్పుగా పారవేయడం వల్ల కలిగే ప్రమాదకరమైన ప్రమాదాలను నివారించడానికి చర్యలు తీసుకొంటామని తెలిపారు. పై కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర

**వాకాడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వాకాడు పోలీస్ స్టేషన్ ఆవరణంలో శనివారం స్వచ్ఛ



ఆంధ్ర, స్వర్ణఆంధ్ర కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ పి.నాగబాబు మరియు వారి సిబ్బందితో కలిసి పరిశుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి దర్శించుకున్న డ్రాగన్ చిత్ర కథానాయకి

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని డ్రాగన్ చిత్ర కథానాయకి కాయదు లోహార్ దర్శించుకున్నారు. ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకొని పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.



## 21న పలమనేరు ఆర్డీఓ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** 21 సోమవారం పలమనేరు ఆర్‌డిఓ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను ఉ.9.30గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలమనేరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని ప్రజల కొరకు ప్రత్యేకంగా ఏప్రిల్ 21న సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తారన్నారు. ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కేంద్రంలో జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యధావిధిగా జరుగుతుందన్నారు.

## మండల బిజెపి నూతన అధ్యక్షుడిగా కుబేరన్ ఏకగ్రీవం

**పిచ్చాటూరు మేజర్‌న్యూస్:** రామగిరి అంకాలమ్మ ఆలయ పరిసరాల్లో శనివారం జరిగిన బిజెపి నూతన కార్యవర్గ ఎన్నికల్లో పిచ్చాటూరు మండల బిజెపి నూతన అధ్యక్షుడుగా అడవి కండ్రిగ గ్రామానికి చెందిన నెట్టేరి. కుబేరన్ పాలేగార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల నిర్వహణ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప, జిల్లా



ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ సమక్షంలో ఎన్నిక జరిగింది. అనంతరం నూతన అధ్యక్షుని శాలువాలతో ఘనంగా సత్కరించారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ బిజెపి పార్టీ క్రియాశీలక సభ్యులు, కార్యకర్తలు, నాయకులు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీని గ్రామస్థాయి నుంచి విస్తరించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. నాకు ఈ పదవి అందించేందుకు కారకులైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నడంబరం ఆనంద్ నాయుడు, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సత్తి వేడు మునికృష్ణయ్య, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, నాయకులు బ్రహ్మానంద రెడ్డి, ఎంఢ్రీ, ఎర్రబ్బ నాయుడు, వెంకటరామరాజు, మునిరత్నం, దాము, సురేష్, లోకేష్, గోవర్ధన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. నూతన బిజెపి అధ్యక్షుడు కుబేరన్ పాలేగా ర్ అభినందనలు తెలిపిన జిల్లా కులసంఘ నాయకులు శనివారం పిచ్చాటూరు మండల బిజెపి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కుబేరన్ పాలేగార్‌కు తిరుపతి పార్లమెంట్ తూర్పు మండలాల పాలే గార్ సంక్షేమ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ ఆ సంఘ నాయకులతో కలిసి అభినందనలు తెలిపారు. పిన్న వయసులోనే బిజెపి మండల పార్టీ అధ్యక్షుడుగా నియమించబడడం మా కుల కుటుంబ సభ్యులకి గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. కుబేరన్ ఇంతింతై వటుడుఇంతై అన్నచందంగా అంచలంచలుగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహ అధిరోహించాలని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు కార్యక్రమంలో శ్రీనివాసులు, నాగయ్య, రమేష్ పాల్గొన్నారు.

## కేంద్రీయ విచారణ కార్యాలయం పునర్వ్యవస్థీకరణపై ఈఓ సమీక్ష

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా కేంద్రీయ విచారణ కార్యాలయంలో మెరుగైన వసతులు కల్పించేందుకు టీటీడీ ఈఓ జె.శ్యామలరావు అదనపు ఈఓ వెంకయ్య చౌదరితో కలిసి శనివారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో కేంద్రీయ విచారణ కార్యాలయం పునర్వ్యవస్థీకరణపై సమీక్ష నిర్వహించారు. తిరుమలలోని కేంద్రీయ విచారణ కార్యాలయం భక్తులకు వసతి, దర్శనటికెట్లు, ఇతర అవసరమైన సేవలను అందించే ప్రధాన కేంద్రంగా పనిచేస్తుంది. అయితే గత కొంత కాలంగా, ముఖ్యంగా రద్దీ సమయంలో సీఆర్వోకు అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు. ఈభవనాన్ని చాలా దశాబ్దాల క్రితం నిర్మించడంతో రోజురోజుకీ పెరిగిపోతున్న భక్తుల సంఖ్యత తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారు. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు, విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌కు చెందిన ఆర్కిటెక్ట్, అర్బన్ డిజైనర్ డాక్టర్ జి.కార్తీక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపొందించి సమగ్ర పునర్వ్యవస్థీకరణ ప్రణాళికను టీటీడీ అధికారులకు వివరించారు. ఈ పునర్వ్యవస్థీకరణ ప్రణాళిక తిరుమల ఏడుకొండల ఆధ్యాత్మిక మహా త్యాన్ని, పర్యావరణానికి అనుగుణమైన నగర ప్రణాళికా సూత్రాలను సమన్వయం చేస్తూ రూపొందించబడింది. ఈఓ శ్యామల రావు మాట్లాడుతూ ప్రత్యేక క్యూలైన్లు, భక్తులు వేచి ఉండే ప్రాంతాలు,



ప్రస్తుత భవనాల పునరుద్ధరణ వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. ఈ ప్రణాళిక టీటీడీ దీర్ఘకాలిక మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా కూడా ఉండాలన్నారు. ప్రస్తుత రద్దీ పరిస్థితులను చక్కదిద్దడం, కొన్ని దశాబ్దాలుగా ఉన్న భవనాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, అలాగే వచ్చే కొన్ని దశాబ్దాల అవసరాలను దృష్టిలో ఉంచుకోవడం ఈ ప్రణాళిక యొక్క ముఖ్య ఉద్దేశమని ఈఓ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీటీడీ చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణ, టీటీడీ పట్టణ ప్రణాళిక-డిజైన్ నిపుణులు రాముడు, తిరుమల ఎస్టేట్ అధికారి వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, వీజీఓలు రాంకుమార్, సురేంద్ర పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేద్దాం

**స్వచ్ఛ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అమర్**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఎలక్ట్రానిక్ పరికరాలవేస్ట్‌తో పర్యావరణానికి పెను ముప్పని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం



స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు ఎలక్ట్రానిక్ పరికరాల వ్యర్థాలతో పర్యావరణానికి తీరని నష్టం వాటిల్లుతుందని మానవాళి మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఈ వేస్ట్ వ్యర్థలతో పర్యావరణ సమతుల్యత పూర్తిగా దెబ్బతినే ఆస్కారముందన్నారు. కాబట్టి ఈవేస్ట్ వ్యర్థాలపై ప్రజల అవగాహన పెంచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి గంగమ్మ గుడి వీధి మీదుగా అవగాహన ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్వీ.రమణారెడ్డి,మెప్మా సిటీ మిషన్ మేనేజర్ బాబా, మున్సిపల్ సిబ్బందితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్బీసీ కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, ఖాజా పీర్, చాంద్ భాషా, బీ.ఆర్.సి కుమార్, సుధాకర్, లోకేష్ ఆచారి, నదీం, సురేష్, మురళీ, చందు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో అశ్వమేధ విద్యార్థుల విజయకేతనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శనివారం విడుదలైన జేఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో స్థానిక ఎంఆర్.పల్లి సర్కిల్ నందుగల అశ్వమేధ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను




కనబరచి విజయకేత నం ఎగురువేశారని కళాశాల డైరెక్టర్లు అబ్దుల్ ఇష్రత్, టియం. గోవర్ధన్‌లు తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు వివిధ కేటగిరీలలో పి.నిఖిల్ 243వ ర్యాంకు, కె.యష్శ్రీ 3089, ఎం.మోనిషా 3110, వి.సిద్ధార్థ 4113,సివి.రేవంత్ 4600, జి.వెంకట్‌రెడ్డి 6624ర్యాంక్ వచ్చిందన్నారు. 40మంది విద్యార్థులకుగాను 18మందికి పైగా జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడం అభినందనీయమన్నారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రిన్సిపాళ్లు సుమతి, రామయ్య అదేవిధంగా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** బెంగుళూరుకు చెందిన బీఎంకే నగేష్ అనే భక్తుడు టీటీడీ సర్వశ్రేయాస్ ట్రస్టుకు శనివారం రూ.10లక్షలు విరాళంగా అందించారు. టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి దాత తరపున విరాళం డీడీని టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరికి అందజేశారు.



## కామెడీ ఎంటర్ టైనర్ మజాకా మీ జీ తెలుగులో

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ఎప్పుడూ ముందుండే జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమాతో వచ్చేస్తోంది. సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్, అన్షు సాగర్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మజాకా' సినిమాని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది. త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో రాజేష్‌దండా నిర్మించిన కామెడీ ఎంటర్టైనర్ 'మజాకా' ఈ ఆదివారం (ఏప్రిల్ 20) సాయంత్రం 6 గంటలకు, మీ జీతెలుగులో. ఈ సినిమా కథ విశాఖ పట్నంలో సాధారణ జీవితాన్ని గడిపే కృష్ణ (సందీప్ కిషన్), అతని తండ్రి వెంకట రమణ (రావురమేష్) చుట్టూ తిరుగుతుంది. కృష్ణకు పెళ్లి సంబంధాలు కుదరక పోవడంతో వెంకటరమణ మొదట తాను వివాహం చేసుకుని తర్వాత కృష్ణకు వధువును చూడాలనుకుంటాడు. కృష్ణకు




మీరా (రీతూ వర్మ) పరిచయమవుతుంది, అదే సమయంలో వెంకట రమణకు యశోద (అన్షు సాగర్) కలుస్తుంది. వారి జీవితాలు ఎలా మారతాయి, మీరా మరియు యశోద ఎందుకు కలవాల్సి వస్తుంది, వారి వివాహాలు ఎలా జరుగుతాయనే విషయాలు తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే మజాకా సినిమా తప్పకుండా చూడాల్సిందే. మజాకా కామెడీ ఎంటర్‌టైనర్గా థియేటర్లలో ప్రేక్షకులను మెప్పించింది.

ఈ సినిమాలోని హృదయాలను హత్తుకునే సన్నివేశాలు, భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి. సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్, అన్షు సాగర్ ప్రధాన పాత్రలు పోషించగా మురళీ శర్మ, హైపర్ ఆది, శ్రీనివాస్ రెడ్డి ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. కడుపుబ్బా నవ్వించే మజాకా సినిమాని మీరూ మిస్ కాకుండా చూసేయండి.

# రూ.1.05 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు

## - చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ శనివారం నగరం లోని పలు ప్రాంతాల్లో రూ.1.05 కోట్లతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, సిమెంట్ కాలువలకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోపే అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవంలో చేస్తుండడంతో నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, స్థానిక నాయకులు, నగరపాలక అధికారులు పాల్గొన్నారు.







# స్వర్ణ ఆంధ్ర..స్వచ్ఛ ఆంధ్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో స్వర్ణ ఆంధ్ర. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జరిగింది. శ్రీకాళహస్తి మున్సిపాలిటీ అధికారులతో కలిసి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, స్వచ్ఛ గ్రామాలు, స్వచ్ఛ నగరాల నిర్వహణతో చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర కల సహకారం అవుతుందని, చెత్తను సేకరించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు చెత్తను తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి రోజా దిష్టి బొమ్మ దగ్ధం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్. వారి అబ్బాయిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ శ్రీకాళహస్తి పట్టణం పెళ్లి మండపం సెంటర్ లో జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి వినుత కోటా రోజా దిష్టి బొమ్మకి చెప్పుల మాల వేసి, ప్యాకేజ్ అన్నందుకు రోజా దిష్టి బొమ్మని చెప్పుతో కొట్టి, దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. రోజా కబడ్దార్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజాకి నగిరి ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా బుద్ధి రాలేదని, నోటికి వచ్చినట్టు పవన్ కళ్యాణ్ గురించి పదే పదే వాగడం సరికాదని హెచ్చరించారు. రోజాని ప్రజలు మరిచిపోయారని, ఎలాగైనా లైమ్ లైట్‌లో ఉండడానికి ప్రయత్నిస్తూ ఇలాంటి చిల్లర మాటలు పవన్ కళ్యాణ్‌ని ఉద్దేశించి చేస్తుందని మండి పడ్డారు. ఎంత ప్యాకేజ్ తీసుకుని పవన్ కళ్యాణ్ గురించి చిల్లర మాటలు మాట్లాడుతున్నావని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేస్తున్నానని, మరొక్క సారి పవన్ కళ్యాణ్ పైన నిరాధార ఆరోపణలు చేసి, చిల్లరగా మాట్లాడితే నగిరిలో రోజా ఇంటిని ముట్టడించి అక్కడే బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వీర మహిళలు, నాయకులు కావలి శివకుమార్, పేట చంద్రశేఖర్, తోట గణేష్, చిన్న తోటి నాగరాజు, చంద్ర శేఖర్ రావు, లక్ష్మి, రాజ్య లక్ష్మి, నితీష్, వెంకట రమణ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, శీను, వినోద్, లక్ష్మణ్, మహేష్, సురేష్, దుమ్ము, దినేష్ తదితరులు పెద్ద ఎత్తున నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్-2025 ఫలితాల్లో నారాయణ విద్యార్థుల హవా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శుక్రవారం రాత్రి విడుదలైన జే.ఈ.ఈ మెయిన్-2025 ఫలితాలలో నారాయణ కళాశాల విద్యార్థులు ఎప్పటిలాగే అత్యుత్తమ ర్యాంకులు సాధించి తమ హవా కొనసాగించారని డి.జి.యం కొండలరావు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఓపెన్ క్యాటగిరిలో ఎం.భానుచరణ్ రెడ్డి 158 (ఈడబ్ల్యూఎస్-7), మణిదీప్ రెడ్డి 274, నిఖిల్ 386,ధనుష్ 466 (ఓబిసి-66), హిమేష్ రాఘవ చంద్ర 502(ఓబీసీ-70),కార్తీక్ శ్రీ 1072, యశ్విత 1535,బాలాజీ సాయిచరణ్ 1654,గగనాదిత్య రెడ్డి 2126 వంటి అత్యుత్తమ ర్యాంకులతో పాటు మొదటి 1000 లో 6,మొదటి రెండువేలలో 8,ఐదువేలలో 14, పదివేలలో 24,ఇరవై వేలలో 39,30 వేలలో 56 ర్యాంకులు ఒక్క ఓపెన్ కేటగిరీలోనే సాధించారని అన్నారు. ఇది గాక రికార్డు స్థాయిలో 500 మందికి పైగా విద్యార్థులు అడ్వాన్స్ డ్ పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు.ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కోర్ డీన్ శ్రీనివాసరావు,డీన్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ సురేష్ ,ఐఐటి ఫ్యాకల్టీ విజయకుమార్,అభిషేక్, చిట్టిబాబు, దుర్గాప్రసాద్, ఏ.జి.యం గోపీచంద్ అభినందించారు.



# గొప్ప పరిపాలనాదక్షుడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

**- తెలుగు రాష్ట్రాల ప్రగతిని ప్రపంచానికి పరిచయం చేసిన తెలుగు జాతి ముద్దు బిడ్డ**
**- ముఖ్యమంత్రి చంద్రబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గొప్ప పరిపాలనాదక్షుడు అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో కొనియాడారు. తెలుగు ఉమ్మడి రాష్ట్రాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎనలేనిది అన్నారు. దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన మేటి రాజకీయ వేత్త చంద్రబాబు నాయుడు అని ప్రశంసించారు.., సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన అరుదైన గౌరవం బాబు సొంతమన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 75 వ పుట్టిన రోజు నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల ప్రగతిని ప్రపంచానికి పరిచయం చేసిన తెలుగు జాతి ముద్దు బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శనివారం ముందస్తుగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు,సామాన్య రైతు కుటుంబంలో పుట్టి అంచలంచెలుగా ఎదుగుతూ.. విలువలు కలిగిన రాజకీయ వేత్తగా.., తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా పనిచేసి.., తెలుగు ప్రజల అభ్యున్నత కోసం పరితపించిన ప్రజా ప్రతినిధి,పాలనాదక్షుడు నారా చంద్రబాబు నాయుడు అని, ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారాయన, అభివృద్ధికి మారు పేరు చంద్రబాబు నాయుడు అని.., ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల



సర్వతో ముఖాభివృద్ధికి బాటలు వేసాయన్నారు. ప్రస్తుతం స్వర్ణాంధ్ర అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నిత్య కృషీవలుడన్నారు. ముఖ్యమంత్రిగా.., తెలుగు దేశం పార్టీ అధినేతగా.. ప్రజాసేవకుడిగా... ఆయన అందిస్తున్న సేవలు నిరుపమాన మన్నారు. ఆధునిక యుగానికి చంద్రన్నను రోల్ మోడల్ గా నిలిపాయని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అభినందించారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా మరోసారి ఏపీ సీఎం చంద్రబాబుకు చిత్తూరు ఎంపి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని, ఆంధ్రప్రదేశ్ను సర్వతో ముఖాభివృద్ధి వైపు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.







# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో.. "శ్రీధర్స్" అకాడమీ విద్యార్థుల ప్రభంజనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శనివారం ఎన్టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) విడుదల చేసిన జేఈఈ మెయిన్స్- 2025 ఫలితాలలో స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులోని శ్రీధర్స్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో వివిధ కేటగిరీలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారని కళాశాల చైర్మన్ మద్దినేని శ్రీధర్ తెలిపారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన వారిలో ఎం.మహేష్ 298వ ర్యాంకు, ఎస్.వంశీకృష్ణారెడ్డి 756,టి.హరజిత్ 1477,టి.నిఖిలేశ్వర్ 4260,ఇ. మంజూశ్రీ 6103,పి.మహమ్మద్ అబుతాలిబ్ 7843, ఎస్.మహమ్మద్ ఇమ్రాన్ 8240,డి.పోషిత 15891 ర్యాంకును సాధించడం జరిగిందన్నారు.ఇందులో జేఈఈ మెయిన్స్ పరీక్షకు 108 మంది విద్యార్థులు హాజరుకాగా,జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షకు 42 మంది విద్యార్థినీ విద్యార్థులు అర్హత సాధించడం అభినందనీయమన్నారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను చైర్మన్ మద్దినేని శ్రీధర్ తో పాటు అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు.తమ సంస్థ పాటిస్తున్న అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో మాత్రమే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని కళాశాల చైర్మన్ మద్దినేని శ్రీధర్ స్పష్టం చేశారు.







# నేటి విద్యార్థులే స్వచ్ఛ స్వర్ణ ఆంధ్ర ప్రచార వారధులు : పులివర్తి నాని



**చంద్రగిరి,మేజర్ న్యూస్:** నేటి విద్యార్థులు స్వచ్ఛస్వర్ణ ఆంధ్ర ప్రచార వారధులని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి పట్టణంలో స్వచ్ఛ,స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంను ఎమ్మెల్యే నాని తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులకు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. గతంలో పెద్దలు చేపట్టిన చిప్కో ,భూదాన్,అక్షర తపస్మాన్, ఇతర పలు సేవ పథకాలు విద్యార్థుల ప్రమేయంతో విజయవంతం అయ్యాయన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గతంలో 2020 స్వర్ణాంధ్ర భవిష్యత్ ప్రణాళిక గురించి చెబితే పలువురు అపహాస్యం చేశారని, ఆ ప్రణాళిక ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి అనుహ్యంగా తోడ్పడిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో 2047 స్వచ్ఛ స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల నిర్వహణకు చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రైనీ ఐపీఎస్ అధికారి హేమంత్, తాశీల్దార్ శివరాం సుబ్బయ్య, ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటరత్నం నాయుడు,సర్పంచ్ ముదికుప్పం రూప రామమూర్తి ఏఎంసి చైర్మన్ గౌస్ బాషా, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ జెడ్పీటిసి రమేష్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అత్తూరు తులసీశ్వర్ రెడ్డి, ఏజిపల్లి బాల , మోహన్ రెడ్డి,గ్యాస్ నాగరాజు, ఎస్సీ సెల్ వేణు, రామారావు బిసిరిపాటి శంకర్,మంగాపురం భాస్కర్, బాలసుబ్ర మణ్యం, సింగు సుధా ,కొత్తపల్లి సునీత, సక్కూరు ధనంజయరెడ్డి, ప్రవీణ్, బీసీ సెల్ మనీ యాదవ్, సునీల్‌కుమార్‌నాయుడు, మండీ రావు, బిజెపి వెంకట ముని, జనసేన తాపసి మురళీకృష్ణ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి : కలెక్టర్

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంద కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ నెల మూడో శనివారం ఈ వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమం ప్రధాన అంశంగా జిల్లావ్యాప్తంగా గ్రామ గ్రామాన వార్డు పరిధిలో కార్యక్రమాల నిర్వహణ చేపట్టారు. మండలంలోని పాలేరు గ్రామ పంచాయతీ లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని శనివారం కలెక్టర్ పరిశీలించారు. ఇంటింటి నుండి చెత్త సేకరణ ప్రతిరోజు జరగాలని తెలిపారు. పాలేరు గ్రామపంచాయతీ లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ గ్రీన్ అంబాసిడర్లు లతో ముఖాముఖి జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు ఇంటింటి నుంచి చెత్త సేకరణ జరగాలని, ఇన్సూరెన్స్ విషయంలో గ్రీన్ అంబాసిడర్ల అందరితో పంచాయతీ సెక్రెటరీ చర్చించి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతినెలా శుభ్రం చేయాలి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. హై ప్లజర్ క్లీనింగ్ మిషన్ ద్వారా ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసే విధానంనకు సంబంధించిన ప్రక్రియను డి పి ఆర్ సి కోఆర్డినేటర్ షణ్ముగం కలెక్టర్‌కు వివరించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద నూతనంగా నిర్మించిన పశువుల నీటి తొట్టెను కలెక్టర్ పరిశీలించారు. పల్లె పండుగ కార్యక్రమం లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.33వేలతో నూతనంగా నిర్మించిన పశువుల నీటి తొట్టెను కలెక్టర్ పరిశీలించారు. నూతనంగా నిర్మించిన నీటి తొట్టెల్లో నీరు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అనంతరం మండల పరిధిలో ఈ-వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ఇండ్లు,హాస్పిటల్స్, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల నుండి ఉత్పన్నమయ్యే కంప్యూటర్లు, టీవీలు, రేడియోలు, మొబైల్ ఫోన్ లు వాషింగ్ మిషన్లు, మైక్రో ఓవెన్లు,సిడి ప్లేయర్లు, ఫ్యాన్లు మొదలగు వస్తువులను పర్యావరణ హితంగా నిర్వహించడం ద్వారా రీసైక్లింగ్ చేసేందుకు ఏర్పాటుచేసిన కలెక్షన్స్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు బాబు రాజేంద్రప్రసాద్, ఇన్చార్జ్ ఎంపీడీఓ శ్రీధర్, మాజీ జెడ్పీ చైర్మన్ కుమార్ రాజా, సర్పంచ్ ఉమాదేవి కృష్ణమూర్తి, ఉప సర్పంచి కామరాజు, ఇతర సంబంధిత జిల్లా,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.





# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దాం

**- స్వర్ణాంధ్ర...స్వచ్ఛ ఆంధ్ర మనందరి బాధ్యత**
**- ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్**

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఎలక్ట్రానిక్ పరికరాల వేస్ట్‌తో పర్యావరణానికి పెను ముప్పని గంగాధర నెల్లూరు నెల్లూరు శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ జనసేన నియోజకవర్గం బాధ్యులు యుగంధర్ పేర్కొన్నారు. కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.... ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు ఎలక్ట్రానిక్ పరికరాల వ్యర్థాలతో పర్యావరణానికి తీరని నష్టం వాటిల్లుతుందని మానవాళి మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఈ వేస్ట్ వ్యర్థలతో పర్యావరణ సమతుల్యత పూర్తిగా దెబ్బతినే ఆస్కారముందన్నారు. కాబట్టి ఈ వేస్ట్ వ్యర్థాలపై ప్రజల అవగాహన పెంచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.మొదట ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో చెత్తను స్వయంగా మండల స్థాయి అధికారులు హరిత రాయబారులు పంచాయతీ కార్యదర్శులు కలిసి కార్యాలయం ఆవరణలో ఉన్న చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంగ్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శి జనార్దన్ రాజు, ధర్మరాజుల ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరావు, ఎంపీడీవో చంద్రమౌళి, తాసిల్దార్ నాగరాజు, విద్యుత్ శాఖ ఏడిఈ చంద్రబాబు, వెలుగు ఏటీఎం కవిత, ఇన్చార్జి ఈ ఓ పి ఆర్ డి నాగరత్నమ్మ పంచాయతీ కార్యదర్శులు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# పార్టీ బలోపేతమే లక్ష్యం

**- చంద్రబాబు జన్మదిన వేడుకలను పండుగ లాగా నిర్వహించాలి...**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు చిట్టిబాబు తెలిపారు. శనివారం తిరుపతిలోని ఒక ప్రైవేటు హోటల్లో నియోజకవర్గ సంస్తాగత ఎన్నికల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జ్ సుగుణమ్మ, టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ లు మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన ఆ సమయం ఆసన్నమైందన్నారు. గత ఎన్నికలలో పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పనిచేయడంతోనే 65 వేల మెజార్టీతో కూటమి అభ్యర్థిని గెలిపించుకోవడం జరిగిందన్నారు. అంత మెజార్టీ రావడానికి పార్టీ నాయకులు కార్యకర్తల కష్టం ఎంతో ఉందని గుర్తు చేశారు. తిరుపతి నియోజకవర్గంలో 52 డివిజన్లలో 274 పోలింగ్ బూతులు ఉన్నాయని ఇంకా పార్టీ బలోపేతం చేయడానికి మన నాయకులు కమిటీని ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. అలాగే కుటుంబ సాధికార సారధులు తిరుపతి నియోజకవర్గంలో 60 మందికి ఇద్దరు చొప్పున ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ప్రతి క్లస్టర్ లో కే ఎస్ ఎస్ భాగమై ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను పండుగ లాగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో శాప్ చైర్మన్ రవి నాయుడు, రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం,రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, రాష్ట్ర కార్యదర్శులు పుష్పావతి యాదవ్, దంపూరి భాస్కర్ యాదవ్, సూరా సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, మబ్బు దేవనారాయణరెడ్డి, పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, ఊకా విజయ్ కుమార్, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట చినబాబు, టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, కోడూరు బాలసుబ్రమణ్యం, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు, చెంబకూరు రాజయ్య, బీజే కృష్ణ యాదవ్, క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, డివిజన్ కమిటీ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతినెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం

**- ప్రతి ఒక్కరూ పాల్గొలి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పిలుపు**

కుప్పం, మేజర్ న్యూస్: స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరించి వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం థీమ్'ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ఎంచుకున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుందని వెల్లడించారు. స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం రోజు జరుపుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు ముఖ్యమంత్రి ఆదేశంతో నెల నెలా ఒక్కో థీమ్ను ఎంచుకుని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, నాయకులు,విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి తద్వారా



స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కుప్పం టీడీపి ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసి వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, కుప్పం నియోజకవర్గ విస్తరణ కమిటీ విభాగ అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్ ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ దాము, కౌన్సిలర్ , నియోజకవర్గమైనార్టీ అధ్యక్షులు జాకీర్ మరియు అధికారులు పాల్గొన్నారు.

# విలువతో కూడిన విద్యనందించాలి

**- చైతన్య ఈ టెక్నో విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే**

పలమనేరు, మేజర్ న్యూస్: విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ నిర్వహించిన పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన చైతన్య ఈ టెక్నో స్కూల్ విద్యార్థులను శనివారం ఆయన అభినందించారు. పోటీలో మొదటి బహుమతిగా ట్యాబ్ ను గెలుచుకున్న రమ్యశ్రీ, రెండోవ బహుమతి సొంతం చేసుకున్న తేజేష్ లకు మెడల్స్ వేసి అభినందించారు. విద్యార్థు లలో మానసిక స్థైర్యంతో పాటు ఆత్మ విశ్వాసం పెంపొందించే విధంగా వారిని తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఏజీఎం సురేష్, రీజనల్ ఇంచార్జ్ చక్రధర్, ప్రిన్సిపాల్ సుభాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో..శ్రీ చైతన్య ప్రభంజనం

**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** శనివారం ఎన్టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) ప్రకటించిన జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచి జాతీయస్థాయిలో మంచి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు.ఇందులో తిరుపతి జోన్ కు చెందిన విద్యార్థులు వివిధ విభాగాల్లో పి.కృష్ణవంశీ 331వ ర్యాంకు, ఇ.జస్వంతి 458, సి.ద్వారక్ 723, ఎంజి.సూర్య 818, బి.ఎ.రెడ్డి 1000, బి.అన్విత్ 12 14, ఎం. మునికృష్ణ 1329, సి.సహస్ర 1742,కె. అభిరామ్ 1885, కే.సతీష్ 1968, ఓ.మోక్షిత్ 2622, సి.వరుణ్ తేజ 3642, కె.మంజు



నాథ మహర్షి 5001, వి. నిఖిలేశ్వర్ రెడ్డి 5268,ఎం.హర్షిణి 5315, యు.హర్షిత బ్రైటి 5361, యు. ఉజ్వల్ సాయి రెడ్డి 5527 లాంటి అత్యుత్తమ ర్యాంకులను సాధించారు.అలాగే పదివేల లోపు ర్యాంకులు 26 మంది,20 వేల లోపు ర్యాంకులు 46 మంది సాధించడంతో పాటు, దాదాపు 85 మంది విద్యార్థుల వరకు జాతీయస్థాయి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలైనటువంటి ఎన్ఐటి, ఐఐటి లలో సీట్లు సాధించగలిగే ర్యాంకులు పొందడం అభినందనీయం. అదేవిధంగా మే 18న జరగబోవు జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు సుమారుగా 450 మంది అర్హత సాధించడం జరిగింది. ఇంతటి ఉత్తమ ఫలితాల సాధన అనేది ఒక పటిష్ట ప్రణాళిక అంకితభావం గల అధ్యాపకులు,పోటీ పరీక్షల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఆబ్జెక్టివ్ మెటీరియల్స్ అలాగే విద్యార్థుల కృషి కారణమని కళాశాల డైరెక్టర్లు సుష్మ శ్రీ నాగేంద్ర కుమార్ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. రాబోవు జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో సైతం ఉత్తమ ర్యాంకులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య తిరుపతి జోన్ ఏజీఎం బివి.ప్రసాద్,డీన్ లు కేఎల్ జి.ప్రసాద్, రామ మోహనరావు, శ్రీనివాసరాజు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# అమ్మవారికి విరాళాలు అందించే భక్తులు ట్రస్టుబోర్డు సభ్యుల వద్ద చెల్లించి రశీదు పొందాలి

**– తిరుపతి గంగమ్మ దేవస్థానం చైర్మన్ బి.యం.కె రవిచంద్రబాబు.**

కుప్పం,మేజర్ న్యూస్:



కుప్పం పట్టణంలోని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సంధర్బంగా అమ్మవారికి విరాళాలు అందించే భక్తులు ఉండిలోనే చెల్లించాలని కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానం చైర్మన్ బి.యం.కె రవిచంద్రబాబు,ఆలయ కమిటీ సభ్యులు భక్తులను కోరారు.విరాళాలు ఇచ్చే భక్తులు సైతం ట్రస్టు బోర్డు వారి వద్ద చెల్లించి రశీదు పొందాలని వారు తెలిపారు.ఈ విషయాన్ని సోషియల్ మీడియాలో సైతం భక్తులకు, ప్రజలకు,తిరుపతి గంగమ్మ భక్తులకు తెలుసే విదంగా విస్తృతంగా ప్రచారం చేసారు.అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనుల, జాతర సంధర్బంగా భక్తులు విరాళాలు అందించి సహకరించాలని వారు కోరారు.

# కుంట్రపాకంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి గ్రామీణ మండలం, కుంట్రపాకం గ్రామపంచాయతీలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యదర్శి ఝాన్సీ అధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది సచివాలయం సిబ్బందిచే పరిసరాల పరిశుభ్రతకు ప్రతిరోజూ కొంత సమయం కేటాయిస్తామని, మా వంతు కృషిగా నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాలకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ... ఈరోజు నుండి నా తోటి వారికి "స్వచ్ఛత పై" "ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి వాటిని శాస్త్రీయంగా తొలగించడం పై అవగాహన కల్పించడానికి" ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శుభపద్మనాభరెడ్డి, వార్డు సభ్యులు, టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని మతాలు గౌరవించే వ్యక్తి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని మతాలు గౌరవించే వ్యక్తి అని శ్రీకాళహస్తి వైసీపీ నేత పసల కిష్టయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శ్రీకాళహస్తి తెలుగుదేశం టిడిపి. నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మతాన్ని రెచ్చ గొడుతున్నాడని విమర్శించడం తీవ్రంగా ఖండిస్తున్నాను. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ఎప్పుడు మతాన్ని రెచ్చగొట్టే విధానాలు చేయలేదని. కులాలు. మతాలు బిజెపి. తెలుగుదేశం పార్టీలు రెచ్చగొట్టి ఓట్లు దండుకునే కార్యక్రమాలు చేస్తాయని. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేయుడని ఖండించారు. టీటీడీలో జరిగే గోసాల ఆవులు మృతిపై జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి సవాల్‌తో తెలుగుదేశం పార్టీ నాయకులు తోక ముడిచి పోలీసు వాళ్ళతో హౌస్ అరెస్ట్ చేశారని మన మా నాయకులు తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురు మూర్తి ఒక దళిత నాయకుడిగా గోశాలకు ఒంటరిగా వెళ్లారని గుర్తు చేశారు. తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మసులు కోవాలని హెచ్చరించారు.

# టాస్క్ ఫోర్సులో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ కార్యాలయం ఆవరణలో శనివారం స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ-వ్యర్థాలు,చెత్త సేకరణ చేపట్టారు.టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు ఆదేశాల మేరకు,ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో కపిలతీర్థం సమీపంలోని టాస్క్ ఫోర్సు కార్యాలయంలో సిబ్బంది ఈ-వ్యర్థాల సేకరణ చేపట్టారు. టాస్క్ ఫోర్సు సిబ్బంది శ్రమదానం చేసి కార్యాలయంలోని వివిధ విభాగాల్లోని ఈ-వ్యర్థాలను సేకరించారు.దీంతో పాటు పరిసర ప్రాంతాల్లోని పిచ్చి మొక్కలు, చెత్త, వ్యర్థాలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు.వీటిని త్వరలోనే రీ సైక్లింగ్ చేయడం లేదా తొలగించడం చేస్తామని టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాయిగిరిధర్, ఎసీఎఫ్ జే.శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ మురళీకృష్ణ, ఆర్ఎస్ఐ లు విశ్వనాథ్, లింగాధర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చౌడేపల్లి ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** జిల్లా ఆరోగ్యశాఖ అదనపు వైద్యాధికారి డాక్టర్ వెంకటప్రసాద్ చౌడేపల్లి ఆరోగ్య కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. లేప్రోసి టిబి, హెచ్ఐవి కేసుల గురించి ఆరా తీసి వివరాలు తెలుసుకున్నారు. టిబి వ్యాధిగ్రస్థులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు స్పర్శ లేని తెల్లమచ్చలు ఉన్నవారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితంగా పరీక్ష చేయిచుకోమన్నారు. కుష్ఠ వ్యాధిగ్రస్థులకు ఉచితంగా ఎం సి ఆర్ అంగవైకల్యం ఉన్న వాళ్లకు శస్త్రచికిత్సలు చేయిస్తామన్నారు. గర్భిణీ స్త్రీలకు, టి బి కేసులకు హెచ్ఐవి పరీక్ష తప్పనిసరిగా చేయమన్నారు. అన్ని ఇండికేటర్లు100 శాతం సాధించాలన్నారు. టిబి, సికిల్ సెల్ టెస్టులు త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మావతి డిగ్రీ, పీజీ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శనివారం స్థానిక శ్రీ పద్మావతి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్. తిరుమల నారాయణమ్మ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉపయోగపడని ఎలక్ట్రానిక్ వస్తువులను వదిలేయకుండా శాస్త్ర సాంకేతిక పద్ధతిలో తిరిగి ఉపయోగపడే విధానాన్ని తెలుసుకోవాలన్నారు. వీటిని చెత్తకుప్పలో పడేయడం ద్వారా జీవులకు అనారోగ్యాన్ని కలిగిస్తాయి అన్నారు.పనికిరాని కంప్యూటర్లు, చార్జర్లు వలన పర్యావరణానికి హాని కలగకుండా చూసుకోవాలని విద్యార్తినిలకు సూచించారు. అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్-1 అధికారిని డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ..రాబోయే కాలంలో ఇ-పరికరాల వలన వాతావరణ కాలుష్యం అధికమవుతుందని తెలిపారు.కాబట్టి వాటిలోని శక్తిని నిర్వీర్యం చేసే విధానంపై విద్యార్థినులు అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు.సమాజ శ్రేయస్సు కోసం ప్రతి వ్యక్తి నిరుపయోగమైన ఎలక్ట్రానిక్ వస్తువుల వలన హాని కలవకుండా చూసుకోవాలని ఎన్ఎస్ఎస్-2 అధికారిని డాక్టర్ దివ్యవాణి అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ హేమలత, డిప్యూటీ వార్డెన్లు సాయి కుమారి,డాక్టర్ లక్ష్మి, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సునీత, అధ్యాపకులు డాక్టర్ శిరీష, డాక్టర్ వసుధ, భారతి, డాక్టర్ పుష్పలత, డాక్టర్ వర ప్రసూన,డాక్టర్ టికె.పద్మజ,డాక్టర్ పద్మావతి,డాక్టర్ లక్ష్మీదేవి, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ ఉమామహేశ్వరి, డాక్టర్ శోభ, డాక్టర్ ధనలక్ష్మి, శైలజ, డాక్టర్ పద్మజ, డాక్టర్ శ్రీవాణి లతోపాటు పెద్ద ఎత్తున విద్యార్థినిలు పాల్గొన్నారు.

# జోహార్ సర్దార్ గౌత్ లచ్చన్న గౌడ్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** బడుగు వర్గాలు పోరాట యోధులు, భారత దేశంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత ప్రజల చేత సర్ధార్ అని పిలుపించుకున్న ఏకైక తెలుగు వ్యక్తి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు సర్ధార్ గౌతు లచ్చన్న 20వ వర్ధంతిని పురస్కరించుకుని శ్రీకాళహస్తి గౌడ్ సంక్షేమ సంఘం. జిల్లా ఈడిగ గౌడ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారి విగ్రహానికి అభిషే కాలతో ఫల పుష్పాలు మాలలు వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గౌడ్ సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా బారువా గ్రామంలో ఒక సామాన్య కుటుంబ జన్మించిన గౌతు లచ్చన్న అణగారిన వర్గాలు అభ్యున్నతికి కోసం అనేక పోరా టాల చేసిన మహానీయుడనీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, వి.వి.గిరి, మొదలగు అనేక మంది జాతీయ నాయకులతో కలసి భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్ని అనేక పర్యాయాలు జైలుకు వెళ్లినారు.మంత్రిగా పనిచేసే సందర్భంలో రాష్ట్రంలో మద్యపానం నిషేధం విధించాలని అప్పటి రాష్ట్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టి ప్రకాశం పంతులు ప్రభుత్వాన్ని పతనానికి ముఖ్యులు. ఏప్రియల్ 19. 2006 లో వారు తుదిశ్వాస విడిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ్ నాయకులు తిరుక్కాల పురుషోత్తం గౌడ్, ఉదయగిరి మోహన్ గౌడ్, పర్వతాల చంద్రశేఖర్ గౌడ్, జెక్కాల దుర్గా ప్రసాద్ గౌడ్,తిరుక్కాల ఆనంద్ గౌడ్, అత్తిరాల శ్రీరాములు గౌడ్,కళాత్తురు రవి గౌడ్,చిట్టూమూరు చిరంజీవి గౌడ్, అప్పారాల గణేష్ గౌడ్ అనేం చక్రీ గౌడ్, హరి జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నాయకుడు మృతి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆలతూరు పంచాయతీ కొత్తూరు గ్రామంలో టిడిపి వీరాభిమాని కార్యకర్త పి ప్రకాష్ గుండెపోటుతో మరణించారు ఎమ్మెల్యే థామస్ ఆదేశాల మేరకు ప్రకాష్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మాజీ ఎంపీపీ జనార్దన్ రాజ, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం విజయానికి కృషి చేశారని మీరు సేవలు మరో లేవన్నారు. ఇతను మృతి పట్ల పార్టీకి తీరని లోటు అన్నారు. మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, సీనియర్ నాయకులు మోహన్, రుక్కు బాబు, మాజీ సర్పంచ్ పరంధామన్ పాల్గొన్నారు.

# భూ రీసర్వేకు పులివెందుల గ్రామ రైతులు సహకరించాలి



**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొండూరు పంచా యతీలోని పులి వేంద్ర గ్రామ ప్రజలు భూ రీ సర్వేకు సహకరించాలని తహశీల్దార్ ఎన్ శరత్ బాబు తెలియజేశారు.శనివారం పులివేంద్ర గ్రామంలో జరిగిన గ్రామ సభలో తహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రాజెక్ట్ లో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా పులివెంద్ర గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, మీ భూమి కి మీ పేరు, ప్రతి భూమికి సరిహద్దులు, ప్రతి భూమికి రికార్డులు, ఈ రీ సర్వే ముఖ్య ఉద్దేశమని, నూతన విధానంలో భూ సర్వే ని చేపట్టడం జరుగుతుందని, రీ సర్వే చేపడుతున్న గ్రామాలలోని భూ యజమానులకు సర్వే జరుగుతేది సమయం ముందుగానే వ్యక్తిగత నోటీసు ద్వారానే కాకుండా, ఎస్ఎంఎస్ ఫోన్ కాల్స్ ద్వారా, లేదా వాట్సాప్ సందేశం ద్వారా కూడా తెలియజేస్తారని, ప్రతి గ్రామమును 200 నుండి 250 ఎకరాలకు ఒక బ్లాక్ గా విభజించి గ్రామ సర్వే రెవెన్యూ బృందముచే సర్వే చేస్తారని తెలిపారు. సర్వే రికార్డుల్లోని తేడాలను, రెవిన్యూ రికార్డు లోని తేడాలను, గ్రామ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, మరియు రి సర్వే డిప్యూటీ తాసిల్దార్ చూసి అక్కడకక్కడే సవరణలకు ప్రతిపాదనలు పంపిస్తారని తాసిల్దార్ తెలిపారు. పై కార్యక్రమంలో సర్వేయర్ డిఇ, మండల సర్వేయర్ పెంచలయ్య, గ్రామ సర్వేయర్లు, వీఆర్వో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మారుతి హాస్పిటల్‌లో అరుదైన చికిత్స

**తిరుపతిరూరల్, మేజర్ న్యూస్:**



ప్రమాదవశాత్తూ గాయపడిన బాలికకు శ్రీ మారుతి హాస్పిటల్స్ నందు విజయవంతంగా అరుదైన శస్త్రచికిత్స డాక్టర్లు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే పాడి పేట కు చెందిన 9 వ తరగతి చదువుతున్న 14 సంవత్సరాల విద్యార్ధిని ప్రమాదవశాత్తు 3 వ అంతస్తు నుండి క్రింద పడి శ్రీ మారుతి హాస్పిటల్స్ ఆర్టీసీ బస్టాండ్ పక్కన బ్రాంచ్ ఎమర్జెన్సీ డిపార్ట్ మెంట్ కు రావడం జరిగింది. వెంటనే ఎమర్జెన్సీ, ట్రామా టీమ్ పర్యవేక్షణ లో అన్ని పరీక్షలు నిర్వహించి శరీరంలో 5 నుండి 6 చోట్ల ఫ్రాక్చర్స్ (పాలి ట్రామా) గుర్తించడం జరిగింది. సాధారణంగా ఇటువంటి మల్టీ ఆర్గాన్స్ ఇంజురీస్ పేషంట్ ను చెన్నై,వేలూరు లాంటి ప్రదేశాలకు రిఫర్ చేయడం జరుగుతుంది. కాని శ్రీ మారుతి హాస్పిటల్ నందు అందుబాటులో ఉన్న అత్యంత అనుభవజ్ఞులైన డాక్టర్స్ బృందం ఉండటం వలన అత్యాధునిక సదుపాయాలను ఉపయోగించి సుమారు ఏడుగురు వైద్యుల బృందం పర్యవేక్షణ లో సుమారు 30 రోజులు చికిత్స అందించి నడవలేని ప్రాణాపాయ స్థితి నుంచి నడవ గలిగె స్థితి లో పేషంట్ ను డిశ్చార్జ్ చేయడం జరిగిందని ఆసుపత్రి మెడికల్ సూపర్ డెంట్ డాక్టర్ తేజ రావు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ ఎండి డాక్టర్. మారుతి కృష్ణ మాట్లాడుతూ ఇప్పుడు మారుతి హాస్పిటల్ నందు అడ్వాన్స్డ్ ఎమర్జెన్సీ, ట్రామా టీమ్ అందుబాటులో ఉంటూ అన్ని రకాల ఎమర్జెన్సీ 24 గంటలు ఇతర నగరాలకు దీటుగా అందుబాటు ధరల్లో వైద్యం అందించడం జరుగుతుందని,ఈ సందర్భంగా శ్రీ మారుతి హాస్పిటల్ వైద్య బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలపడం జరిగింది. పేషంట్ యొక్క తల్లిదండ్రులు మాట్లాడుతూ అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్న మా కుమార్తె ను శ్రీ మారుతి హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగాలకు తరలించి.ఈ ఆసుపత్రి లో అనుభవజ్ఞులైన వైద్యుల మేనేజ్మెంట్ అంకిత భావం శ్రద్ధ తో చికిత్స అందించి మా పాప ప్రాణాన్ని నిలబెట్టి తిరిగి నడవ గలిగిన స్థితి కి తీసుకు వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్లిష్టమైన వైద్యం అందించిన వైద్య నిపుణులు ఆర్థో నిపుణులు డాక్టర్ మునిరత్నం కృష్ణ,డాక్టర్ డి ఎల్ వెంకటేష్, డాక్టర్ నవీన్ బాబు, న్యూరో సర్జన్ నాగరాజు,డాక్టర్ నరసింహులు, ఫిజీషియన్ డాక్టర్ సిద్ధార్థ రెడ్డి, డాక్టర్ మహేష్ కుమార్ వీరు విజయవంతంగా చికిత్సను అందించారు.

## వన వేణుగోపాల స్వామికి విశేష పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి విశేష పూజలు స్వామివారినిప్రత్యేకంగా శనివారం అలంకరించారు. పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది.

## చెక్కునత్తంలో 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమం



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని టీడీపి నాయకులు శనివారం కుప్పం మండలం, చెక్కునత్తం పంచాయతీలో అట్టహాసంగా నిర్వహించారు. రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశను దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని చేపట్టారన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చెక్కునత్తం మణి,పార్టీ అధ్యక్షులు మునిరత్నం, రామప్ప, పంచాయతీ కార్యదర్శి మురళి, రవి, కృష్ణప్ప, మాదేశ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టికాహారం అందించాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** బరువు తక్కువ గల పిల్లలకు పౌష్టికాహారం అందించాలని కార్వేటి నగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ శకుంతల అన్నారు. శనివారం వెదురుకుప్పంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహారాల ప్రదర్శన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, రెండు సంవత్సరాల లోపు పిల్లలకు తీసుకోవలసిన వెయ్యి రోజుల సంరక్షణ గురించి వివరించారు. స్థానికంగా తక్కువ ధరలలో లభించే వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు ఉపయోగించి సరైన పోషణ గల ఆహారం తీసుకోవాలని సూపర్వైజర్ వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు విజయ కుమారి, చిరంజీవి, అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా మండల ఉపాధ్యక్షుడికి సన్మానం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** వైకాపా మండల ఉపాధ్యక్షులుగా నియమితులైన ధన శేఖర్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు తన పదవికి సహకరించిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామికి, నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మికి ధన్యవాదాలు తెలియజేస్తూ బీసీలకు అండగా నిలిచిన పార్టీ వైకాపా అని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ రాజు, రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రెటరీ చందు రాజు, మండల వైఎస్ఆర్సిపి నాయకులు దొరబాబు, మురళి, వైస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి, ఐటీ వింగ్ సీను రెడ్డి, రత్నం రెడ్డి, శోభన్ బాబు, రఫీ, మహిళా నాయకురాలు గిరిజమ్మ, మోహనమ్మ, యువకులు, మహిళలు, కార్యకర్తలు విచ్చేశారు.

## ప్రకాశం పార్క్ వాకర్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రకాశం మున్సిపల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పార్కులోని వ్యర్థాలను వాకర్ సభ్యులచే తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో మన పరిసర ప్రాంతాలను మనమే శుభ్రపరుచుకునే విధంగా ఈ కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వినాయకసాగర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సుబ్రమణ్యం రాజు, మునిసిపల్ పార్క్ అధ్యక్షులు గోపినాథ్, సెక్రటరీ చంద్రకాంత్, కోశాధికారి గురునాథ్, ఉపాధ్యక్షులు జగన్నాథం, సోనీ వెంకటేశ్వర్లు, దాసు, మస్తాన్, మునిబాబు, దేవా, నాయుడు,బలరాం రెడ్డి, చిన్ని, రాజేశ్వరి, లక్ష్మయ్య యాదవ్, కోలా లక్ష్మీపతి, కొత్తపల్లి మునిరత్నం, శంకరయ్య, మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం పట్టణంలో శుక్రవారం జరిగిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మెకానిక్ మహబూబ్ బాషా కుటుంబ సభ్యులకు ప్రభుత్వం మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసింది. ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబులు శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం జరిగిన ఘటనపై సమాచారం అందుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధిత కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకోవాలని సదుద్దేశంతో ఘటన జరిగిన 24 గంటలు గడవకముందే బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎస్ వి వైద్య కళాశాలలో స్వర్ణఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** శనివారం ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఏ చంద్రశేఖరన్ ఆధ్వర్యంలో ప్రతినెల మూడవ శనివారము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తారు. ఇ-వ్యర్థాలు, లేదా ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, విస్మరించబడిన విద్యుత్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాలను సూచిస్తాయి, అవి ఇకపై పనిచేయవు లేదా కావాల్సినవి కావు. వాడేసిన కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్‌లు, ఆస్పత్రి ఎమర్జెన్సీ వార్డులో, వైద్య కళాశాల క్లాస్ రూముల్లో వాడుతున్న ఎలక్ట్రానిక్ పరికరాలు, టెలివిజన్లు మరియు ఉపకరణాలు వంటి ఈ పరికరాలు విలువైన మరియు ప్రమాదకరమైన పదార్థాలను కలిగి ఉంటాయి, అవి సరిగ్గా పారవేయకపోతే పర్యావరణానికి హానికరం. డి ఎస్ ఎన్ మూర్తి, డాక్టర్ వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా వైద్య అధ్యాపకులకు వైద్య విద్యార్థులకు వైద్య సిబ్బందికి నాలుగో తరగతి సిబ్బందికి శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య బిఎస్ఎన్ మూర్తి డాక్టర్ వెంకటేశ్వర్లు డాక్టర్ మాధవి లత వివిధ విభాగాల అధిపతులు యూజీ పిజి వైద్య విద్యార్థులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ఆశయ సాధనే లక్ష్యం

**వైసీపీ నరసింగాపురం పంచాయతీ నూతన అధ్యక్షుడు మించాల ప్రవీణ్ కుమార్..**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** వైకాపా ఆశయ సాధనలో సమిధనై పోరాడుతానని నరసింగాపురం పంచాయతీ వైసీపీ అధ్యక్షుడిగా ఎన్నికైన మించల ప్రవీణ్ కుమార్ తెలిపారు. గత 13 ఏళ్లుగా పార్టీ ఉన్నతికి ప్రవీణ్ విశిష్ట సేవలు అందించారు. ఆయన సేవలను గుర్తించిన అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎంపిటిసిగా అవకాశం కల్పించారు. ఈ క్రమంలో మరోమారు ఆయన సేవలు అవసరమని గుర్తించిన వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ చెవిరెడ్డి మోహిత్, నరసింగాపురం పంచాయతీ అధ్యక్షుడిగా నియమించారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు సత్కరించి అభినందనలు తెలిపారు.



## వెస్ట్ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించండి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** వెస్ట్ బెంగాల్‌లో మమత బెనర్జీ ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన కొనసాగించాలని బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా తెలిపారు. శనివారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో డి ఆర్ ఓ మోహన్ కుమార్ ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ



గత కొన్ని రోజులుగా వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలో హిందూ కుటుంబాలపై జరుగుతున్న దౌర్జన్యకాండ పై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చాలా దారుణం అని. స్వస్థలాలు వదిలేసి హిందువులంతా వలసలు వెళ్ళేటటువంటి పరిస్థితిని చెక్కదిద్దలేని మమత ప్రభుత్వం,ఈ దమనకాండను నిరసిస్తూ నేడు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చిత్తూరు లోని గాంధీ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం చెప్పడం జరిగిందని, పశ్చిమ బెంగాల్ లో మమత ఎనర్జీ ప్రభుత్వాన్ని రద్దు చేసి,రాష్ట్రపతి పాలన విధించాలని, మమత హఠావో దేశ్ కో బచావో అనే డిమాండ్లతో చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ కి వినతి పత్రం సమర్పించడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు పట్నం సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివకుమార్ , బిజెపి నాయకులు చిట్టిబాబు కొల్లా, కరుణాకర్ సిద్దు, రామభద్ర, బ్రహ్మానంద రెడ్డి, ఆర్ఎస్ఎస్ రఘు, శివ, విహెచ్పి బాలాజీ, బండి రమేష్, పోతపోల రామ్మూర్తి, శోభారాణి హరినాథ్, భాస్కర రావు, చిన్నస్వామి, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి కింద చెక్కు పంపిణీ



**కార్వేటినగరం మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మండలం కేశవ కుప్పం పంచాయతీ మర్రి మాను ఇండ్లు గ్రామానికి చెందిన గోపాల్ రాజు కరోనా సమయంలో వ్యాక్సిన్ వేసుకోక ఆ వ్యాక్సిను వికటించి అనారోగ్యం కావడంతో వేలూరు సీఎంసిలో దాదాపు 30 లక్షల పైగా కుటుంబ సభ్యులు ఖర్చు చేసినట్లు తెలిపారు. వారు ఖర్చు చేసిన దాన్ని ప్రభుత్వానికి వినతిపత్రం ఆసుపత్రికి సంబంధించిన బిల్లులు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద పంపడంతో పది లక్షల రూపాయలు చెక్కును విప్ డాక్టర్ వి ఎం థామస్ ఎంపీడీవో కార్యాలయంలో చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు గోపాల్ రాజ్ మాట్లాడుతూ వైద్య ఖర్చులు కోసం 10 లక్షల రూపాయలు సహాయం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యేకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శి జనార్దన్ రాజు, చిత్తూరు జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ చిరంజీవి లక్ష్మీ రవి రాజు, బీసీ సెల్ నాయకుడు రవి యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## హిందువులపై జరుగుతున్న హింసకాండకు నిరసన



పలమనేరు, మేజర్‌న్యూస్: ఏపీ రాష్ట్రవ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ పిలుపు మేరకు పలమనేరు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ భవానికీ, జిల్లా కలెక్టర్‌కు పశ్చిమ బెంగాల్ నందు హిందువులపై జరుగుతున్న హింసకాండకు నిరసన తెలుపుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నందు రాష్ట్రపతి పాలన విధించాలని కోరుతూ పలమనేరు విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు రాచమడుగు సత్య ప్రకాష్, సిద్దయ్య, బిజెపి నాయకులు శరవణ, విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు అందరూ కలిసి ఆర్డీవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.



## సీఎం చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా రూ.1 లక్ష విరాళం

కుప్పం, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి, కుప్పం ముద్దుబిడ్డ నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు సందర్భంగా ఆయన వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ 1 లక్ష రూపాయలు శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానంకు అందజేసినట్లు చైర్మన్ బి. యం.కె రవిచంద్రబాబు తెలిపారు. శనివారం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానమునకు "భూదానం" చేయు కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, సిబిఎన్ వ్యక్తిగత కార్యదర్శి మనోహర్‌లు వచ్చి ప్రారంభించారు. ఈ సందర్బంగా తిరుపతి గంగమ్మ దేవస్థానం చైర్మన్ బి.ఎం.కె రవి చంద్రబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా సిబిఎన్ వ్యక్తిగత కార్యదర్శి పి.మనోహర్ తన సొంత నిధుల నుండి 1 లక్ష రూపాయలు దేవస్థాన ఉపయోగముకు భవన కొనుగోలుకు విరాళంగా ఇచ్చినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. భూదానం కార్యక్రమంకు మొదటి రోజే పి.మనోహర్ ఒక లక్ష రూపాయలు విరాళంగా చెల్లించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా అమ్మవారి భక్తుడు శ్రీనివాసులు (రావుకాలం శీన) అనే అతని దగ్గర నుండి 60 లక్షల రూపాయల భవనాన్ని దేవస్థానం ఉపయోగం కోసం కొనుగోలు చేస్తూ ఒక్క లక్ష్య యాభై వేల రూపాయలు అడ్వాన్స్ గా ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు.శారదమ్మ కంద స్వామి,ఎం నరేష్,సి. సింధూ రాజకుమార్, మంజులమనీ, సంతోషమ్మ జయరాం నాయుడు,ఎస్. పవన్ మహేష్,ఎన్. వినయ్,వెన్నెల శరవణ,వీ.ఏ. లక్ష్మి,ఎన్. జ్యోతిష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే కాలుష్యంలేని చిత్తూరు సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

నియంత్రించడంలో భాగంగా రానున్న నెల రోజులపాటు క్షేత్రస్థాయిలో చేపట్టనున్న ఈ చెక్ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తమ గృహాలు, దుకాణాల్లోని వృధాగా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాల పరిధిలోని సచివాలయాల్లో అప్పగించాలని కోరారు. ఇలా సేకరించిన "ఈ వ్యర్థాలను" ప్రైవేటు వెండర్స్ ద్వారా హానికరం కాని రీతిలో రీసైక్లింగ్ చేయడం జరుగుతుందన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ" ఆంధ్ర ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం మంచి నిర్ణయం అన్నారు. మంచి పనులు చేస్తున్న ప్రభుత్వానికి, అధికారులకు ప్రజలు సహకరించాలని రానున్న నెల రోజులపాటు చేపట్టనున్న "ఈ-చెక్" కార్యక్రమాల్లో భాగంగా ప్రజలు తమ వద్దనున్న పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను సచివాలయాల్లో అందించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజల సహకరించి "కాలుష్యం లేని చిత్తూరు" నగరంగా మార్చేందుకు అధికారులు, ప్రజలు సమన్వయంతో కృషి చేయాలన్నారు. నగరపాలక కార్యాలయంలో చేపట్టిన "ఈ చెక్" కార్యక్రమంలో భాగంగా.. ప్రజా ప్రతినిధులు అధికారులు "స్వచ్ఛత ప్రతిజ్ఞ" చేశారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని పిలుపునిచ్చారు. జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు కొబ్బరినూనె, సబ్బులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, ఎంహెచ్వో డా.లోకేష్, నగర పాలక అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తప్పవు


### జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తప్పవని




చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, కుప్పం డీఎస్పీ పార్థసారథి హెచ్చరించారు. శుక్రవారం కుప్పం పట్టణంలో జరిగిన ఘటనపై జిల్లా ఎస్పీ శనివారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయం నందు పాత్రికేయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కారును వేగంగా నడప రాదన్న మహబూబ్ భాషాపై రేమో అనే (మూర్తి) దాడి చేయడం దారుణమన్నారు. ఈ దాడిలో మహబూబ్ బాషా ప్రాణాలు కోల్పోయారని, దాడికి పాల్పడ్డ వ్యక్తిని పోలీసులు అదుపులోనికి తీసుకున్నట్టు తెలిపారు.

స్థానికంగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే స్థానికంగా గంజాయి రవాణాలను అరికట్టడం జరిగిందన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.























## పాత గుంటలో స్వచ్ఛంద

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పాత గుంట గ్రామపంచాయతీలో శనివారం స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఎంపీడీవో పురుషోత్తం, తహసిల్దారు బాబు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా పాత గుంట పంచాయతీ నందు ఎలక్ట్రానిక్ వేస్ట్ పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మూడవ శనివారం ను కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి ఉమాశంకర్, సర్పంచ్ భువనేశ్వరి, నాయకులు బొజ్జా రెడ్డి, భాస్కర్ రెడ్డి, యతీశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి పోలీసులు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ పార్కు లో శ్రీకాళహస్తి డిఎస్పి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పార్కు పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థములు. చెత్తను ఊడ్చి శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి డిఎస్పి లక్ష్మి నరసింహమూర్తి. శ్రీకాళహస్తి పట్టణం సబ్ ఇన్స్పెక్టర్ డి గోపి. రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్. రవి నాయక్, శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పోలీసు అధికారులు, మునిసిపాలిటీ సిబ్బంది. ప్రజలు పాల్గొనడం జరిగింది.

## తిరుచి వాహనంపై ఊరేగిన వేణుగోపాల స్వామి

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో వసంతోత్సవాల్లో భాగంగా ఆలయంలో శనివారం మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు స్నాపన తిరుమంజనం పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఆస్థానం వేద పండితులు నిర్వహించారు. రాత్రి ఉత్సవమూర్తులను తిరుచి వాహనంపై సర్వాంగ సుందరంగా అలంకరించి వేద పండితులు మంత్రోచ్చారణ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.




## టపాకాయల గోడౌన్ లలో తనిఖీ

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** పట్టణంలోని పలు టపాకాయల గోడౌన్లను పోలీసు రెవెన్యూ అధికారులు తనిఖీ చేశారు. ఎస్సై నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలోని శబరి కృష్ణయ్య శంకర్రావు టపాకాయల గోడౌన్లను తనిఖీ చేసి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు గోడౌన్ దారులకు సూచించారు. ఆర్ఐ భారతి వీఆర్వో శ్రీపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మంద కృష్ణతో శ్రీకాళహస్తి ఎంఆర్పిఎస్ నాయకులు.



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** జాతీయ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగని హైదరాబాద్ ఆయన నివాసంలో ఎంఆర్పిఎస్ నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్సీ వర్గీకరణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ఇచ్చిన సందర్భంగా వారిని శేష వస్త్రంతో సన్మానించి శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ శ్రీకాళహస్తి నియోజకవర్గం యువసేన ఇంచార్జ్ మన్నేపల్లి ఈశ్వర్, శ్రీకాళహస్తి పట్టణ యువసేన అధ్యక్షులు పాలూరి వెంకట ముని తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** 2024 ఎన్నికల్లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అంటూ హామీలిచ్చి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని,11 నెలలు అవుతున్నా ఇప్పటివరకు హామీలను అమలు చేయకపోవడం సమంజసం కాదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తిరుపతి జిల్లా కార్యదర్శి రాయపనేని హరికృష్ణ అన్నారు. శనివారం నారాయణపురంలోని ఐఎఫ్టియు కార్యాలయంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈనెల 21న చేపట్టనున్న ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాయపనేని హరికృష్ణ మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలే కాకుండా,176 హామీలిచ్చి రాష్ట్ర ప్రజలను ముఖ్యంగా ఓటర్లను నమ్మించి అధికారాన్ని కూటమి ప్రభుత్వం హస్తగతం చేసుకునిందని తెలిపారు. ఇందులో సంవత్సరానికి మూడు సిలిండర్లు, పెంచిన పెన్షన్లకు కోతలుపెట్టి అమలు చేస్తూ మిగిలిన వాటిని గాలికి వదిలేసారన్నారు. తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంటిలో చదువుకుంటున్న పిల్లలందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15 వేలు ఇస్తామని,18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు 1500, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరని ఇచ్చిన హామీలు నేటికీ అమలకు నోచుకోలేదన్నారు. 50 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెన్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,20 లక్షల మందికి ఉద్యోగాల కల్పన, నిరుద్యోగులకు నెలకు 3000 భృతి, రైతులకు అన్నదాత సుఖీభవ ఎప్పుడు అమలుచేస్తారో అర్థం కాని పరిస్థితి నెలకొని ఉందన్నారు. తిరుపతి నగర కార్యదర్శి పి.వెంకటరత్నం మాట్లాడుతూ మొత్తం 176 హామీలు ఇచ్చిన ఉమ్మడి మేనిఫెస్టో గురించి కూటమి ప్రభుత్వానికి గుర్తు లేదా అని ప్రశ్నించారు. ఈ మోసాలు, ద్రోహాలకు వ్యతిరేకంగా ఈనెల 21వ తేదీన రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమాలలో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసి భారీ ఎత్తున ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో ప్రజలు, విద్యార్థులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు తిరుపతి కన్వీనర్ లోకేష్, పిఓడబ్ల్యు కన్వీనర్ అరుణ, పిడిఎస్యు నాయకుడు ధనశేఖర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# తుమ్మలగుంటలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి గ్రామీణ మండలం, తుమ్మలగుంట గ్రామపంచాయతీ లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బీరుదాల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది సచివాలయం సిబ్బంది చే పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తామని, మా వంతు కృషి గా నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ... ఈరోజు నుండి నా తోటి వారికి "స్వచ్ఛత పై" "ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి వాటిని శాస్త్రీయంగా తొలగించడం పై అవగాహన కల్పించడానికి" ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు, టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.



## నూర్ బాషా (దూదేకుల)సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డి.జి. గఫూర్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** నూర్ భాషా ముస్లిం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి చెందిన గఫూర్ నియమితులయ్యారు. రాష్ట్ర నూర్ భాషా (దూదేకుల) ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సయ్యద్ బాజీ అధ్యక్షతన శుక్రవారం విజయవాడలో జరిగిన రాష్ట్ర దూదేకుల సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాజీ ఆదేశాల మేరకు దూదేకుల నూర్ భాషా ముస్లిం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి చెందిన డి.జి. గఫూర్ ను నియమించడమైనది. నూర్ బాషా ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా డి.జి. గఫూర్ ను ఎంపిక చేయడం జరిగిందని శని వారం రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జ్ డి హుస్సేన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డి.జి. గఫూర్ మాట్లాడుతూ నన్ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న నూర్ బాషా ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం కుటుంబ సభ్యులకు, రాష్ట్ర నూర్ బాషా ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎస్ బాజీకి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. త్వరలోనే రాష్ట్రం మొత్తం పార్టీ టించి జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీలు ఏర్పాటుకు కృషి చేస్తానని, అదేవిధంగా నూర్ బాషా అభ్యున్నతి కోసం, నూర్ బాషా హక్కుల, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.



## సికె పల్లి, పుల్లమ్మ నాయుడు కండ్రిగ గ్రామాలలో పశువులకు పశు వైద్య శిబిరం

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** జాతీయ సాంఘిక సేవ పథకంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర పశు వైద్యశాల విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రామచంద్రపురం మండలం లోని సికె పల్లి పంచాయతీ, పుల్లమ్మ నాయుడు కండ్రిగ గ్రామాలలో శనివారం ఉచిత పశువుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దాదాపు 173 పశువులకు సాధారణ చికిత్స లు, పిడుదులు, గోమారుల నిర్వహణకు మందులు పిచికారి చేశారు. దాదాపుగా 55 పశువులకి గర్భ కోస వ్యాధులకు చికిత్సలు, 50 గొడలకు నట్టల నివారణ, 10 పశువులలో శాస్త్ర చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి పాల్గొని రైతు సోదరులు ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా పుల్లమ్మ నాయుడు కండ్రిగ గ్రామంలో జరిగిన పశు వైద్య శిబిరం లో మాజీ సర్పంచ్ రెడ్డప్ప నాయుడు మాట్లాడుతూ పశువైద్య శిబిరాలు రైతులకు చాలా ఉపయోగకరం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల మాజీ ఉపాధ్యక్షులు మురళీమోహన్, దేవరాజు నాయుడు, మండల పశు వైద్య సహాయకులు సోమశేఖర్, రాజశేఖర్, దామోదరం ,బాలచంద్ర, తారక రామ, సిద్ధు, తిరుపతి పశు వైద్య కళాశాల డాక్టర్లు, పశు వైద్య విద్యార్థులు, పాడు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ ఆంధ్ర - సర్వేక్షన్ లో .. చీపురు పట్టిన తహశీల్దార్..



**సూళ్లూరుపేట మేజర్, న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట రెవిన్యూ కార్యాలయం ఆవరణంలో తహసిల్దార్ నరిసింహ రావు, యం.పి.డి. ఓ.ఎ.వి. మురళి క్రిష్ణ, ఆధర్యంలో శనివారం స్వచ్చ ఆంధ్ర. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా తమ సిబ్బంది తో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తహసిల్దార్ తమ సిబ్బంది తో కలిసి చీపుర పట్టి మండల ఆవరణంలో ఉన్న చెత్తను తొలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కార్య దర్శులు,వి. ఆర్. ఓ.లు లక్కడ ఉన్న ప్రజలతో సహరించి స్వచ్చ ఆంధ్రబి స్వర్ణా 0 ధ్ర పై అవగాహన కల్పించి రోడ్డి కి ఇరు వైపుల ఉన్న పేడ దిబ్బల ను తొలిగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎ.ఇ. ఆర్ ఐ. రాజగోపాలు,వి. ఆర్.ఓ లు, ప్రజా ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన జనవాణికి 36 వినతులు




తిరుపతి (పొలిటికల్) ,మేజర్ న్యూస్ : జనసేన జనవాణికి కార్యక్రమానికి 36 వినతులు వచ్చాయి. శనివారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్యాలయంలో జరిగిన జనవాణిలో ప్రజలు తమ వినతులను అందించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అత్యవసర పనిపై వెళ్ళడంతో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ వినతలు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతుల్లో అత్యధికంగా మున్సిపల్ కార్పోరేషన్ కు సంబంధించి 19, నాలుగేసి చొప్పున రెవెన్యూ, విద్యుత్ శాఖకు చెందిన వినతులు వచ్చాయి. టిటిడికి సంబంధించి రెండు, పోలీస్ శాఖకు సంబంధించి మూడు, ఆర్టీసికి సంబంధించి ఒకటి, అలాగే మరో మూడు వినతులు అందాయి. ఈ వినతులను శాఖల వారీగా విభజించి ఆయా శాఖాధిపతులకు పంపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పోరేషన్ సహాయ కమిషనర్ అమరయ్య, డిఈ భవాని, విద్యుత్ శాఖ ఏఈ ఉమాపతి, జనసేన కార్పోరేటర్లు ఎస్ కే బాబు, దూది కుమారి, నగర అధ్యక్షులు రాజా రెడ్డి, ఆకేపాటి సుభాషిణి, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, బాబ్జీ, పొటుకూరి ఆనంద్, బాలసుబ్రమణ్యం అయ్యంగార్, రాజేష్ ఆచ్చారి, కెఎంకె లోకేష్, రమణారెడ్డి, సుబ్బారావు, ఆముదాల వెంకటేష్, మల్లిశెట్టి లక్ష్మీ, కోకిలా, తోట జయంతి, శిరీష, రాధా తదితరులు పాల్గొన్నారు.

## "గీతా పఠనం" విశ్వవ్యాప్త జ్ఞానార్జన..



**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్ :** గీతా పఠనం ద్వారా విశ్వవ్యాప్త జ్ఞానార్జన పొందవచ్చని స్థానిక శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల (ఎస్పీడబ్ల్యూజేసీ) ప్రిన్సిపాల్ సి.భువనేశ్వరి విద్యార్థినిలకు సూచించారు.శనివారం కళాశాల నందు ప్రిన్సిపాల్ అధ్యక్షతన తిరుపతి అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం(ఇస్కాన్) వారు ఆధ్యాత్మిక ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు.ముందుగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..గీతా పఠనం మానసిక ఒత్తిడి దూరం చేయడంలో ప్రధాన భూమిక పోషిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రధాన వక్త నిత్యముక్తదాస్ ఆధ్యాత్మిక ప్రేరణా ప్రవచనాలు విద్యార్థినిల ను మంత్రముగ్ధుల్ని చేశాయి.మనసుని ఏకాగ్రతగా ఉంచుకోవడంలో భగవద్గీత పఠణం వలన మానసిక స్థైర్యం,ధైర్యం అలవడుతుందని మానవ నిత్యజీవితంలో అలవాటుగా అలవర్చుకోవాలని, మానవ జీవన వికాసానికి ఎంతో ఉత్కృష్టమైందని, ప్రస్తుత తరుణంలో విద్యార్థినిలు పరీక్షల్లో,మరియు పోటీ పరీక్షల్లో ఒత్తిడికి గురి కాకుండా భగవద్గీత లోని శ్లోకాలను అన్వయిస్తూ సోదాహరణంగా వివరించారు. విద్యార్థినిలను ఉత్సాహపరిచి ఎంతో స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చి, శ్రీవారి,శ్రీ పద్మావతి,శ్రీకృష్ణ భగవానుడి ఆశీస్సులు ఉండాలని దీవించారు. ఇస్కాన్ కృష్ణ భక్తులు శ్రీకృష్ణ ఆరాధన గీతాలు మరియు గోవింద నామాలు ఆలపించి సంగీత కార్యక్రమాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో భవాని ప్రసాద్,డా:జయమ్మ, డా.కల్పన,డా ధనమ్మ అధ్యాపకులు కళాశాలసిబ్బంది,మరియు విద్యార్థినిలు పాల్గొని ప్రవచనాలను భక్తిశ్రద్ధలతో ఆలకించారు.

## శ్రీవారి సేవలో శుభం చిత్రబృందం, నిర్మాతగా సమంత

**తిరుమల మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుని శుభం చిత్రబృందం సభ్యులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో చిత్ర నిర్మాతగా మారిన సమంత రుత్ప్రభు, కథానాయకులు చరణ్ ప్రదీప్, హర్షిత్ రెడ్డి, శ్రీనివాస్ గవిరెడ్డి, చిత్ర కథానాయికలు శాలిని, శ్రీయ, శ్రావణిలు స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా%ౌ%.ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రాలు సత్కరించారు. ఆలయం వెలుపల చిత్ర బృందం మీడియాతో మాట్లాడుతూ%ౌ%..మే 9 వ తేదీ శుభం సినిమా విడుదల కనున్నట్లు వెల్లడించారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు కలసి చూడాల్సిన సినిమాగా తెలిపారు. హర్రర్ తో పాటు ఫుల్ లెన్త్ కామెడీ ఎంటర్టైనర్ గా సినిమా ఉండనున్నట్లు తెలిపారు. చాలా రోజుల తరువాత జంధ్యాల కామెడీ తలపించేలా భార్య భర్తల నడుమ సన్నివేశాలు ఉంటాయన్నారు.





## సంస్కృత భాష నుండి అన్ని భాషలు ఉద్భవించాయి

### ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు
**తిరుపతి సంస్కృతి విద్యాపీఠం సంస్కృత భారతి పూర్వ పూర్వకాలిక సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ**

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్ :** తిరుపతి సాంస్కృత విద్యాపీఠంలో రెండు రోజులు కార్యక్రమంలో భాగంగా విశ్వవ్యాప్తంగా సంస్కృతి యొక్క వైభవాన్ని చాటేందుకు ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపిఎస్ మాట్లాడుతూ దేశంలో ఉన్నటువంటి అన్ని ప్రాంతాల నుంచి ప్రముఖులు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సంస్కృతం యొక్క గత వైభవాన్ని మళ్లీ తీసుకొచ్చేందుకు మీ కృషి మరువలేమన్నారు. సంస్కృతం భాష దైవభాష అని ప్రతి , సంస్కృతం సార్వజనిత భాషని అన్ని భాషలకు మూలమని, భాష యొక్క విశిష్టత తెలియజేసినారు.లక్ష 30 వేల సంస్కృత భాష శిబిరాలని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. సంస్కృత భాష నుండి అన్ని భాషలు ఉద్భవించాయన్నారు. సైన్సు, గణితము , ప్రతి సబ్జెక్టు కూడ సంస్కృతం నుంచి వచ్చిందన్నారు.

1981 వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు 44 సంవత్సరాలుగా సంస్కృతి భాషను సార్వజనిత భాషగా తీసుకురావాలని సంకల్పంతో ఎంతో కృషి చేస్తున్నారు.
ఈ భాషను గౌరవిస్తూ దాన్ని ప్రచారం కోసం, ఎంతో సంకల్ప బలం కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ సంస్కృత భాష ప్రచార ఉద్యమంలో భాగస్వాము లైన అందరూ కూడా మహనీయులు, ధన్యులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉన్న మహనీయులతో మాట్లాడడం నాకు కలిగినటువంటి అదృష్టంగా భావిస్తున్నాని మన మూలాలను మన సంస్కృతిని పునరుద్ధరించుకొవాల్సిన అవసరం ఉందన్నారు..ఇప్పటివరకు ఈ విద్యాలయము రెండు లక్షల మంది అధ్యాపకులు తయారు చేయడం శుభపరిణామన్నారు.అంతేకాకుండా 80 లక్షల మందికి సంస్కృతాన్ని పరిచయం చేయడం మాములు విషయం కాదు. వచ్చే సంవత్సరానికి ఇది ఒక్కకోటి 60 లక్షల మందికి సంస్కృతం పరిచయం చేయాలని అశిస్తున్నాను.సంస్కృతం నేర్చుకోవడం బాగుంటుంది అనే భావన కూడా నాలో కలుగుతుంది.ఈ విశిష్ట కార్యక్రమంలో పాల్గొన్న నా అదృష్టంగా భావిస్తున్నన్నారు.





## బాలల పరిశీలనా గృహాన్ని పరిశీలించిన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతిలో నిర్వహించబడుతున్న బాలుర బాలిక్షల ప్రత్యేక వసతి గృహలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు సభ్యులు కమిషన్ సభ్యులు గొండు సీతారాం,కుమారి ఆదిలక్ష్మి త్రిపర్ణ,జంగం రాజేంద్ర ప్రసాద్,బత్తుల పద్మావతిలు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇక్కడి పిల్లలతో భేటీ అయ్యారు, క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కోరారు. వసతి గృహ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలనీ కోరారు. తరుచుగా వైద్య పరిక్షల నిర్వహణ చేయాలనీ, అన్నదికార వ్యక్తులును అనుమతించరాధాని కమిషన్



తెలిపారు. భోజనంలో నాణ్యత ఎలా ఉంది,విద్య ఎలా అందిస్తున్నారు, ఏ కారణాలతో ఈ గృహానికి చేరుకోవాల్సి వచ్చింది,క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణపై ఆరా తీశారు,మనో వికాసానికి ఎటువంటి చర్యలు తీసుకుంటు న్నారో హెూం సూపరింటెండెంట్ ఎం.త్రినాధరావు నుండి అడిగి తెలుసుకున్నారు. వీరు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పిల్లల అభివృద్ధి,వారి సంక్షేమానికి విశేష కృషి చేస్తున్న ఈ తరుణంలో బాలల హక్కులు,వారి అభివృద్ధికి హెూం నిర్వాహకులు తమ వంతు సహాయ సహకారాలు అందించాల్సిందేనని అన్నారు,అలాగే బాలుర వసతి గృహము లో పిల్లలుతో పరిసరాలు పరిశుభ్రత,దుస్తులు ఉతకడంలోనూ,అలాగే వారితో సున్నాలు వేయించడం వంటి పనులు చేయించడం దృష్ట్యా కమిషన్ కి ఫిర్యాదు లు వస్తున్న నేపథ్యాయమలో బాలల హక్కుల ఉల్లంఘనలుగా భావిస్తున్నారు,ఇలాంటివి చేయిస్తే అటువంటి అధికారులు,సిబ్బందిపై క్రమ శిక్షణా చర్యలు చేపట్టేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సిద్ధంగా ఉంటుందని అన్నారు,అనంతం హెూం లో కలియదిరిగారు ఈ కార్యక్రమంలో పరిశీలన గ్రాహల సూపరింటెండెంట్లు ఎం.శరత్ బాబు డా జయాశ్రీ డిప్యూటీ సూపరింటెంట్ వి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నా గ్రామం నా గౌరవం నా బాధ్యత, శుభ్రత

**స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు డా. కలికిరి మురళీమోహన్"**

**పూతలపట్టు మేజర్ న్యూస్:** పూతలపట్టు మండలం కేంద్రంలో గల పక్కాలగుట్ట కాలనీలో స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం మధ్యాహ్నం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లి"పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళి మోహన్ హాజరయ్యారు. పూతలపట్టు గ్రామస్థులు, యువత, మహిళా సంఘాలు, స్కూల్ విద్యార్థులు, అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ తమ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తాము కృషి చేస్తామని యువత, మహిళలు, గ్రామస్తుల చేత లి"నా గ్రామం శుభ్రత %-% నా బాధ్యత"లి అనే నినాదంతో మురళీమోహన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ.. "స్వచ్ఛత అనేది మన సంస్కృతిలో భాగంగా మారాలని కోరారు. పరిశుభ్రత వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగవుతుందని, మనం శుభ్రంగా ఉంటే మన చుట్టుపక్కల వాతావరణం కూడా ఆరోగ్యంగా ఉంటుంది" అని అన్నారు. ప్రభుత్వం ఒక్కటే కాదు, ప్రతి ఒక్కరికి శుభ్రతపై బాధ్యత ఉండాలి" అని స్పష్టం చేశారు. "పరిశుభ్రత అనేది కేవలం ఒక కార్యక్రమం కాదు... అది మన జీవిత శైలిలో భాగం కావాలని, మన ఇంటి ముందు నుండి మన గ్రామం వరకు ప్రతిచోటా శుభ్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేసే ప్రయత్నాలకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, మనమంతా కలిసికట్టుగా శుభ్రతను సంస్కృతిగా మార్చుకుంటేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది" అని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల టిడిపి అధ్యక్షులు దొరబాబు చౌదరి, టిడిపి నాయకులు చంద్రమౌళి, గుంటూరు మురళీ, చిరంజీవి గొడగుచింత దాము, హరి బాబు మరియు నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం జయప్రదం చేయండి

## ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం జయప్రదం చేయాలని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కింది కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఆదివారం ఉదయం 8:30 గంటలకు పార్టీ కార్యాలయం కేక్ కటింగ్, 8:45 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ అన్న కాంటీన్ వద్ద కేక్ కటింగ్, 9 గంటలకు ప్రభుత్వ హాస్పిటల్ నందు పండ్లు పంపిణి కార్యక్రమం, 9:20 గంటలకు తొట్టంబేడు ఎమ్మార్వో ఆఫీస్ పక్కనగల ప్రభుత్వ మహిళా హాస్టల్ నందు ఆర్వో ప్లాంట్ ప్రారంభోత్సవం జరుగుతుంది. ఉదయం 9:40 గంటలకు నెక్స్ట్ షోరూం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం జరుగుతుంది. ఉదయం 10 గంటలకు గాలిగోపురం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం, 10:20 గంటలకు బ్రిడ్జి వద్ద అన్న కాంటీన్ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# శునకానికి అంత్య క్రియలు



**గుడిపాల, మేజర్‌న్యూస్:** శునకానికి అంత్య క్రియలు చేసిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. వివరాల ఇలా ఉన్నాయి గుడిపాల మండలంలోని రాసనపల్లి గ్రామానికి చెందిన ప్రకాష్ వేలాంగన్ని దంపతులు ఎంతో ఆప్యాయంగా పెంచుకున్న శునకం అనారోగ్యంతో బాధపడుతు శనివారం మృతి చెందింది. ఈ శునకానికి సాధారణ మనుషులకు ఏవిధంగా ఐతే దహన సంస్కారాలు నిర్వహిస్తారో అదేవిధంగా నిర్వహించారు. తన కుటుంబంలో ఒక వ్యక్తిని కోల్పోయామని వారు కన్నీరు పెట్టుకున్నారు.

# ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రామచంద్రయ్యకు ఘనసత్కారం

**సత్యవేడు మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రయ్యను ఘనంగా సత్కరించారు. శనివారం స్థానిక ప్రెస్క్లబ్లో గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి సలీం భాష, సహాయక కార్యదర్శి అనిల్ కుమార్ సమక్షంలో సత్యవేడు టిడిపి మండల నాయకుడు మురళి(చికెన్ చిన్న) జగన్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రామచంద్రయ్యను ఘనంగా సత్కరించారు. పూలమాలవేసి సాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో నజీర్ భాష తదితరులు ఉన్నారు.




# ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శెట్టిపల్లి మునిశేఖర్ పదవీ విరమణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వివిధ మండలాల మండల విద్యాశాఖ అధికారులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిశేఖర్ వృత్తిలో నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన వ్యక్తిగా పలువురు మండల విద్యాశాఖ అధికారులు కొనియాడారు. తాను చిన్నతనం నుంచి ఏదైనా పనిని సాధించేంత వరకు విశ్రమించడని కొనియాడారు. ప్రధాన ఉపాధ్యాయులు మునిశేఖర్ దొరవారిసత్రం మండలం విద్యాశాఖ అధికారిగా కూడా పనిచేస్తున్నారని ఎక్కడ పని చేసిన తన వంతు కృషి నిబద్ధతగా ఉంటుందని పనిలో ఆలస్యం ఏనాటికి జరగదని అన్నారు. మరి కొంతమంది ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వృత్తి రీత్యా కాకుండా చిన్నతనం నుంచి ఆటపాటల్లోనూ చదువులోనూ ఆయనకు సాటి మేటి లేరని తెలిపారు. సమకాలికుడు గా ఎన్నో కార్యక్రమాల్లో పాలుపంచుకొని ప్రతి ఒక్కరి మన మన్ననల్ని పొంది ,మానసిక , స్థైర్యం ధైర్యము కలిగినవాడని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ ప్రతి ఒక్కరితో మంచిగా నడుచుకునే సౌశీల్యం కలిగిన వ్యక్తిగా వినయ విధేయతలతో రాణించేటువంటి వ్యక్తిగా ఎంతో గుర్తింపును పొందాడని కొనియాడారు. ప్రభుత్వం ఉన్నత పాఠశాలను అభివృద్ధి పదంలో నడిపించినటువంటి ఏకైక వ్యక్తిగా కొనియాడారు. మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బంధుమిత్రులు, విద్యార్థులు తల్లిదండ్రులు స్నేహితులు బంధువులు పదవి విరమణ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ప్రతి ఒక్కరూ ప్రధాన ఉపాధ్యాయులు ముని శేఖర్ పదవి వివరణ అనంతరం ఆయురారోగ్యాలతో తన విశ్రాంతి సమయాన్ని గడపాలని అభినందిస్తూ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు శంకరయ్య, మునిరత్నం, శ్రీనివాసులు, రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి నల్ల మాకు శ్రీనివాసులు, రిటైర్డ్ లెక్చర్ వెంకటేశ్వర్లు,లాయర్ గంగా ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ ముత్తు స్వామి, శ్రీనివాసులు, దొరస్వామి, డి కవిత, పలువురు ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు నాగరాజు, ప్రభాదేవి సిఆర్పి చెంగయ్య, రికార్డ్ అసిస్టెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఈ- వేస్ట్‌ను ఇవ్వండి.. నగర అభివృద్ధికి సహకరించండి : కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రమాదకరమైన ఎలక్ట్రానిక్ వేస్ట్ తమకు అందజేసి తిరుపతి నగర శుభ్రతకు సహకరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం ఈ-వేస్ట్ సేకరణ, నిర్వహణపై నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మునిసిపల్ కార్యాలయం నుండి శ్రీదేవి కాంప్లెక్స్ వరకు సాగిన ఈ ర్యాలీని కమిషనర్ ఎన్.మౌర్య, శాప్ చైర్మన్ రవి నాయుడు, యాదవ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, ఏపీఎంఐడిసి డైరెక్టర్ విజయకుమార్, డిప్యూటీ మేయర్లు ముద్రనారాయణ, ఆర్.సి. మునికృష్ణ, కార్పొరేటర్ నారాయణ, అధికారులు పాల్గొని ర్యాలీని ప్రారంభించి పాల్గొన్నారు. శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జనవరి నెలలో పరిశుభ్రత - పచ్చదనం, ఫిబ్రవరి నెలలో వేర్వేరుగా చెత్త సేకరణ, మార్చిలో ప్లాస్టిక్ నియంత్రణ థీమ్‌తో ప్రజల్లో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ఏప్రిల్ నెలలో ఈ-వేస్ట్ నియంత్రణ థీమ్ తో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఎలక్ట్రిక్ దుకాణాల వద్ద వేస్ట్ సేకరించామని అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను న్యూ బాలాజి కాలనీలోని అన్నా క్యాంటీన్ సమీపంలో ఏర్పాటు చేశామని ఈ-వేస్ట్ ను అక్కడ ఇవ్వ వచ్చునని అన్నారు. అలాగే అన్ని సచివాలయాల వద్ద కూడా ఇవ్వవచ్చునని తెలిపారు. ఇలా సేకరించిన వేస్ట్‌ను సురక్షితంగా రీ సైకిల్ చేస్తామన్నారు. ప్రజలు ఈ-వేస్ట్ ను మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి కూడా అందించవచ్చునని తెలిపారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. జన్మభూమి, పరిసరాల పరిశుభ్రత వంటి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఈ వేస్ట్ వలన కాలుష్యం పెరుగుతోందని దీన్ని నియంత్రించేందుకు ప్రత్యేక కార్యక్రమం రూపొందించారని అన్నారు. ఇందులో అందరూ భాగస్వాములై ఎలక్ట్రానిక్ వ్యర్థాల నియంత్రణకు సహకరించాలన్నారు. స్వచ్ఛ తిరుపతి సాధనకు అందరూ సహకరించాలన్నారు. యాదవ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, ఏపీఎంఐడిసి డైరెక్టర్ విజయకుమార్, డిప్యూటీ మేయర్లు ముద్రనారాయణ, ఆర్.సి.మునికృష్ణ మాట్లాడుతూ నగరం సుందరంగా, పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి బాధ్యత అన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా, తడి, పొడి చెత్తగా వేరు చేసి నగరపాలక సంస్థ సిబ్బందికి అందించి నగర శుభ్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ-వేస్ట్ అందించిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, సర్వేయర్ కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

## డీఆర్ఓ నరసింహులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతినెల



మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందనీ ప్రతి ఒక్కరు భాగస్వామ్యంతో కావాలని డిఆర్ఓ నరసింహులు తెలిపారు. శనివారం ఉదయము స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరము నందు డిఆర్ఓ నరసింహులు కలెక్టర్ లోని జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. డిఆర్ఓ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై ప్రతి ఒక్కరు కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ నెల మూడవ శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ అనే ప్రధాన అంశంతో ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టరేట్లోని ప్రతి కార్యాలయంలో అన్ని పరిసరాలను, ఫైలును పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ వేస్ట్ సేకరణ (ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ) ప్రధానాంశం అని తెలిపారు. అన్ని కార్యాలయాల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను, చెత్త, ఇతర వ్యర్థాలను రీసైక్లింగ్ చేయాలి అని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతను పాటించే విషయంలో అందరు భాగస్వాములు కావాలని తెలిపారు. జిల్లా అధికారులు సిబ్బందితో కలిసి డిఆర్ఓ స్వచ్ఛంద గురించి అందరూ చేత ప్రతిజ్ఞ చేయించారు.

# భూసేకరణపై జీవో ఎంఎస్ నెంబర్ 39 రద్దు చేయాలి

## పలు గ్రామాల రైతులు తహసిల్దారు రాజశేఖర్‌కు వినతి

**సత్యవేడు మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలోని ఇరుగుళం, కొల్లడం, పెద్దఈటిపాకం, రాళ్లకుప్పం గ్రామాల్లో ఏపీఐఐసీ ద్వారా భూములు సేకరించడానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 39 ఉత్తర్వును రద్దు చేయాలని సంబంధిత రైతులు పలువురు ఇంచార్జ్ తహసిల్దార్ రాజశేఖర్కు వినతి పత్రం సమర్పించారు. శనివారం దాదాపు 30మంది రైతులు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ రాజశేఖర్ను కలిసి భూసేకరణను ప్రస్తావించారు. ఇరుగుళం రైతులు విజయ్‌శంకర్ రెడ్డి, కాశీ.ప్రతాప రెడ్డి మాట్లాడుతూ రైతుల అభిప్రాయాలు తెలుసు కోకుండా భూసేకరణకు ప్రభుత్వం పూనుకోవడం సమంజసం కాదన్నారు. ఏకంగా 2583 ఎకరాలను సేకరించడానికి ప్రభుత్వం 39 జీవోను ఇవ్వడం రైతులను అన్యాయం చేయడమేనన్నారు. మా ప్రాంతంలో చెరువుల కింద సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములు అన్నారు. పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తూ ఇక్కడ రైతులు బతుకు జీవనం కొనసాగిస్తున్నట్టు వారు గుర్తు చేశారు. రెండు పంటలు పండే భూములను తీసుకోవద్దని భూసేకరణ చట్టంలో ఉందన్నారు. పైగా 2006లో ఆర్థిక మండలి ఏర్పాటు సమయంలో చేపట్టిన భూసేకరణలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రైతులు హైకోర్టును ఆశ్రయించడంతో భూసేకరణ నుంచి మా గ్రామాలను తప్పించారన్నారు. అనంతరం భూముల రిజిస్ట్రేషన్‌పై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాల్సిందిగా పలుమార్లు కలెక్టర్ను కలిసి వినతులు సమర్పించిన ప్రయోజనం లేకపోయిందన్నారు. ప్రత్యేక ఆర్థిక మండల కోసం అప్పట్లో సేకరించిన 7246 ఎకరాలలో ఇప్పటికీ ఇంకా రెండు వేల ఎకరాలు ఖాళీగా ఉన్నట్టు వారు పేర్కొన్నారు. 100 కంపెనీల ఏర్పాటుకు అవసరమైన భూములు అందుబాటులో ఉండగా మళ్లీ భూసేకరణ చేపట్టి రైతులు వద్ద నుంచి భూములు తీసుకోవాలనుకోవడం సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఇరుగుళం రైతులు సుశీల్ కుమార్ రెడ్డి, శ్రీరామచంద్రారెడ్డి, జయశంకర్ రెడ్డి, బాలసుందరం రెడ్డి, బాలాజీ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రఘునాథ రెడ్డి, మునికృష్ణారెడ్డి, శశికిరణ్, మనిశెట్టి, సరవన, కొల్లడం రైతులు నిరంజన్ రెడ్డి, రవి రెడ్డి, రాజ, మునికుమార్, రాళ్ల కుప్పం రైతులు మురళినాయుడు, జైచంద్రనాయుడు, ధనంజయనాయుడు, హరి, పెద్దఈటిపాకం రైతులు రాజేష్, రజనీకాంత్, రామకృష్ణయ్య, మనోజ్, సదాశివం పాల్గొన్నారు.

